నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
21 ఆదివారం, జులై 2024 పేజీలు: 08

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పరిశీలించారు. ఆసుపత్రిలో గత ముఖ్యమంత్రి పోటోలను మార్చకుండా ప్రభుత్వం మారినా అదికారులు ఏమి చేస్తున్నారని వస్తుపోయారు. వైద్యాధికారి కరిముల్లా ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వైద్యాధికారిని ఆసుపత్రిలో వైద్యులు కాని, సిబ్బందికాని అవసరమైన వాటి గురించి ఆరా తీసారు. ఆసుపత్రిలో ప్రస్తుతం ఎక్స్‌రే, జనరేటర్, తది తర సౌకర్యాలు అవసరమన్నారు. వాటి గురించి చర్చించి తాను సమకూర్చే బాధ్యత తీసుకుంటానని, వైద్య సేవలు అందించడంలో అందుబాటులో డాక్టర్లు లేకపోతే ఉపేక్షింది లేదన్నారు. ప్రతి ఒక్కరూ నిర్ణిత సమయంలో అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, ధనపాల జగన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పునరుద్ఘాటించారు. కడప నగరంలో శనివారం ఆమెతోపాటు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డిలు కలిసి బిజీ బిజీగా గడిపారు. ఈ సందర్భంగా కడప నగరంలో ద్వారక నగర్‌లో శ్రీనివాస రెడ్డి నివాసంలో ప్రజలతో మమేకమయ్యారు. ప్రజా సమస్యలపై వారు వినతు లు స్వీకరించారు. అనంతరం జిల్లా కోర్టు పక్కన ఉన్న ఆర్టిసి ఆర్ఎమ్ ఆఫీసు వద్ద ఆర్‌టిసి ఆర్టీసి ఎంప్లాయీస్‌తో ఆత్మీయ సమాసంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఏంప్లాయిస్ యూనియన్ నాయకులు సన్మానించారు. ఆ తరువాత కడప నగరంలో నీ గాంధీనగర్ స్కూల్ వద్ద రోడ్ డ్రైనేజీ ప్రారంభో త్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కడప నగరంలోని వినాయక నగర్ వద్ద ఉన్న సిటీ ప్యాలెస్ లో హకీకా ఫంక్షన్ లో ఓ సమావేశంలో పాల్గొన్నారు. అ నంతరం కడప నగరంలో నీ ఓల్డ్ రిమ్స్ లో ఉన్న బిసి భవన్ పరిశీలించారు. అదే విదంగా కడప నగరంలోని మృత్యాంజయకుంటలో శివాలయం అభివృద్ధి పై చర్చించారు. కడపను ఆదర్శ నగరంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని వారు వెల్లడించారు.

# చంద్రన్నా.... రాజంపేట పై దృష్టి సారించరూ..!




వార్త 4 లో

**నియోజకవర్గంలో మారని నాయకుల తీరు,,,**
**పోటా పోటీగా కార్యక్రమాలు**
**దేవుని సన్నిధిలోనూ ఎవరికి వారే**
**ఇన్‌చార్జి నేనంటే నేను అంటూ హంగామా**
**అయోమయంలో కార్యకర్తలు,,**
**అధిష్టానం చర్యల కోసం ఆశగా తెలుగు తమ్ముళ్లు..**

ఉరిమి ఉరిమి మంగళం మీద పడ్డట్టు నాయకులు నాయకులు తమ పట్టు నిలుపుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు కార్యకర్తలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇప్పటికే గెలవాల్సిన సీట్లో ఓటమి కొని తెచ్చుకొని పరువు పోగొట్టుకున్న టిడిపి పార్టీకి నాయకుల మధ్య ఉన్న ఆధిపత్య పోరు కార్యకర్తల మనోభావాలను దెబ్బ తీయడమే కాకుండా పార్టీ పరువును కు దెబ్బ తీసేలా రాజంపేట నియో జకవర్గం లో పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం నియోజకవర్గ ప్రజలు చంద్రన్న ఇటు వైపు చూడన్న అంటూ టిడిపి అధినేతను వేడుకుంటున్నారు.

# భూ సేకరణ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: జాతీయ రహదా రుల అభివృద్ధి పనుల్లో భాగంగా జిల్లాలో చేపడు తున్న భూసేకరణ ప్రక్రియను ప్రభుత్వ లక్ష్యం మేరకు త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబందధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరు గుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు సం బంధించి భూ సేకరణపై.. శనివారం కలెక్టరేట్ లోని గ్రీవిన్స్ సెల్ హాలులో జేసీ గణేష్ కుమార్, డిఎఫ్ఓ సం దీప్ రెడ్డిలతో కలిసి సంబంధిత శాఖల అధికారులు, ఇం జనీర్లతో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ.. జిల్లాను అన్ని రంగాల్లో ప్రతిష్టాత్మ కంగా అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా రహదారులను విస్తృత పరిచి.. రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా.. జిల్లా మీదుగా వెళ్తున్న జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న 7లో

# శిథిలావస్థలో కడప పాత బస్టాండ్

### పెచ్చు లూడుతున్న పైకప్పు - అపరిశుభ్రంగా ఉన్న పరిసర ప్రాంతాలు పట్టించుకోని అధికారులు




కడప సిటి మేజర్ న్యూస్: రాయల సీమ నడిబొడ్డున ఉన్న కడప పాత బస్టాండ్ అభివృద్ధికి నోచుకోక శిథిలా వస్థకు చేరుకుంటోంది పై కప్పు పెచ్చు లూడుతున్న వైనం చూసి ప్రయాణికులు బిక్కు బిక్కు మంటూ కాలం గడుపుతు న్నారు. ఈ బస్టాండ్ పరిసర ప్రాంతాలు దుర్వాసన కొడుతూ అపరి శుభ్రంగా మారాయి బస్టాండ్ పరిస్థితి ఇంత దారు ణంగా ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకో వడం లేదనే విమర్శలు వెల్లు వెత్తు తున్నాయి. మౌలిక సదుపాయాల్లో బాగంగా బాతురూములు, టాయిలెట్లు లేక ప్రయాణికులు ఎంతో ఇబ్బందికి

4లో

# వై.జి.సురేంద్ర తీరే వేరు

## తీరు మారదా అంటూ పార్టీశ్రేణులు నిలదీత



కురబలకోట, మేజర్ న్యూస్ కురబలకోట మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వై.జి. సురేంద్ర తీరే వేరని తెలుగు తమ్ముళ్లు మండిపడుతున్నారు. ఎంపీటీసీల ఎన్నికల మొదలు ఇప్పటివరకూ అటు టీడీపీ ఇటు వైస్సార్సీపీ పై దొంగవైకరిని ప్రదర్శిస్తూ టీడీపీకి నష్టం చేకూరుస్తున్నావని మండల టీడీపీ నాయకులు నిలదీశారు .ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం తరపున పోటీచేసిన అభ్యర్థుల నామినేషన్లను వైస్సార్సీపీ నాయకుల ప్రోద్బలంతో అధికారులు తిరస్కరించారు. దీంతో విసుగు చెందిన టీడీపీ నాయకులు కురబలకోట మండలం మొత్తం ఎన్నికలనుండి తప్పుకుందామని నిర్ణయించుకున్నారు. అప్పుడు కూడా ముందుండిన ఇతను తానుకూడా తప్పుకుంటానని టీడీపీ శ్రేణులను ఒప్పించారు. అయితే వైస్సార్సీపీ వాళ్ళతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని ఇతని నామినేషన్ వెనక్కు తీసుకోకుండా తంబళ్లపల్లి నియోజక వర్గంలోనే ఏకైక ఎంపీటీసీగా ఏకగ్రీవం చేయించుకున్నాడు. ఇదే మని ప్రశ్నించిన టీడీపీ నాయకులను తాను టీడీపీ కాదని వైస్సార్సీపీలో ఎంపీటీసీగా కొనసాగుతానని చెప్పారు. తర్వాత జరిగిన టీడీపీ మండల సంస్థాగత ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ప్రోద్బలంతో మండలకన్వీనర్గా కురబలకోట మండలంలో కొన సాగుతున్నారు. మండల టీడీపీ మొత్తం వ్యతిరేకించినా శంకర్యాదవ్ ఆయన్నే కొనసాగించారు. తెలుగుదేశానికి కంచుకోటగా ఉన్న కురబలకోట అప్పటి నుండి పార్టీ పతనం మొదలైందని పార్టీశ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైస్సా ర్సీపీకి,ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డికి వ్యతిరేకంగా ఏ కార్యక్రమం చేపట్టినా అక్కడ వై.జి సురేంద్రయాదవ్ కనిపిస్తాడని పార్టీ శ్రేణులు నిలదీస్తున్నారు.

# భక్తుల కొంగుబంగారం ఉప్పలపాడు అభయాంజనేయ స్వామి



జమ్మలమడుగురూరల్ మేజర్ న్యూస్ : జమ్మలమడుగు తాలూకాలోని మైలవరం మండలం గొల్లపల్లి ఉప్పలపాడు నందు వెలసిన అభయాంజనేయ స్వామి కలియుగ ప్రత్యక్ష దైవంగా ప్రజల కోరుకున్న ముక్కులను తీరుస్తున్నారని ఆలయ పూజారి సత్యనారాయణ స్వామి అర్చకులు పవన్ స్వామి పత్రికాముకంగా తెలియజేశారు. రాష్ట్ర నలమూలాల నుండి భక్తులు ప్రతి శనివారం నాడు ఉప్పలపాడుకు విచ్చేసి వారి మొక్కుల ప్రకారము స్వామి వారికి ప్రదక్షిణలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారని ఆలయ అర్చకులు పవన్ స్వామి తెలియజేశారు. ఆలయం నందు శనివారం కొండాపురం మండలానికి చెందిన బెడుదురు చిన్న కులాయప్ప వారి కుటుంబ సభ్యులు కాంట్రాక్టర్ స్వామివారి అన్న ప్రసాద వితరణకు సహాయ సహకారాలు అందించారని ఆలయ ప్రధాన పూజారి సత్యనారాయణ స్వామి తెలియ జేశారు. కార్య క్రమంలో భాగంగా ప్రజలు ఆంజనేయస్వామికి విచ్చేసి తమ మనసులోని కోరికలను కోరుకొని నిష్టగా స్వామికి మొక్కులు తీర్చుకున్న వారికి స్వామివారి కటాక్షం ఎల్లవేళలా అందుతుందని ఆలయ ప్రధాన పూజారి సత్యనారాయణ స్వామి తెలియజేశారు. ఇక్కడ వెలసిన ఆంజనేయ స్వామి ఎంత మహిమ గల వారిని ఎంత మహిమ గల వారిని భక్తులు కోరు కున్న వెంటనే తమ కోరికలను నెరవేర్చి, కష్టాలను రూపుమాపుతారని తెలియజేశారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ జనసేన నాయకులకు, జనసైనికులకు, వీరమహిళలకు మరియు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన 5 లక్షల రూపాయల జీవిత భీమా మరియు 50,000 రూపాయల ప్రమాద భీమాతో కూడిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం జూలై 18 వ తేది నుండి 28 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి. ప్రదీప్ రెడ్డి, సూర్యచంద్ర రెడ్డి, ధీరజ్, పవన్ కళ్యాణ్, శివ, హాజీ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

## నియోజకవర్గస్థాయి అధికారులకు ఎమ్మెల్యే జహా ఆదేశం



మదనపల్లె, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషా ఆదేశించారు. శనివారం సాయంత్రం మదనపల్లి నియోజకవర్గంలో విజృంభిస్తున్న సీజనల్ జబ్బులు, డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు ప్రబలకుండా ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎమ్మెల్యే నివాసం వద్ద అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, పి. హెచ్.సి సెంటర్ల డాక్టర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీలు,హెల్త్ అసిస్టెంట్లు, మున్సిపాలిటీ,సచివాలయ సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మునిసిపల్ కమీషనర్ కె.ప్రమీల,డిఎల్ పిఓ నాగరాజు, మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఎమ్మెస్ రాజు, ఆర్ఎంవో ప్రసాద్రాజు, మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాలు ఎంపిడిఓలు బానుప్రసాద్, షాలెట్, వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్యనికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ఎక్కడ కానీ తాగునీటి కాలుష్యం జరగ కుండా వాటిని వెంటనే అరికట్టాలన్నారు. వర్షపు నీరు మురుగునీరు నిల్వ ఉండ కుండా వాటిని తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఇదేక్రమంలో ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.దోమల నియంత్రణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. మురుగునీరు ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడంతోపాటు మలాథియాన్ స్ప్రే చేయాలన్నారు. గ్రామాలలో అవసరమైన చోట ఫాగింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడైనా అంటువ్యాధులు ప్రబలాయని తెలిస్తే అధికారులు అప్రమత్తమై జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఇందులో ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే సహించబోమని హెచ్చరించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచాలని సూచించారు.

# జగన్ వ్యాఖ్యలు.. దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం

## టిడిపినేత మహమ్మద్ షబ్బీర్



వేంపల్లె మేజర్ న్యూస్: వ్యక్తిగత హత్యపై మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు, దిగజారుడు రాజకీయాలకు నిద ర్శనమని టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ సిఎం తమ తప్పులను కప్పిపుచ్చుకోవాడాని, అక్కరలేని ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడా జరుగుతున్న వ్యక్తిగత హత్యలపై తెలుగు దేశం పార్టీకి ఆపాదించడం సరైంది కాదని, జగన్ తన దిగజారు డు రాజకీయాలు మరోసారి రుజువైందన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన కేవలం నెల రోజుల మాత్రమే అయిందని, ఇంకా పూర్తిగా మంత్రిత్వ శాఖలు కూడా ఏర్పాటు కాలేదన్నారు. వినుకొండ జరిగిన పాతకక్షల హత్యపై రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించేందుకు ఈనెల 24న ఢిల్లీలో ధర్నా చేస్తామని మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గు చేటు అన్నారు. తమ సొంత నియోజకవర్గంలోని దిద్దిగుంటలో పరమేశ్వరరెడ్డి, లింగాల మండలంలో నాగరాజు, సొంత బాబాయి వైఎస్ వివేకాను అత్యంత ఘోరంగా హత్యలు గావించిన కేసులను ముందుకెళ్లా కుండా నీరుగార్చే ప్రయత్నం చేయలేదా? అప్పుడు శాంతి భద్రతలు గుర్తుకు రాలేదా అని మాజీ సిఎం జగన్ను ప్రశ్నిం చారు. చక్రాయపేట మండలంలోని కర్నాటి నాగభూషణంరెడ్డి ఇంటిని అక్ర మంగా కూల్చినప్పుడు శాంతి భద్రతలు ఏమయ్యాయని నిలదీశారు. ఇవన్ని ప్రజలు గమనించే వైకాపాను ఓడించారని, ఇప్పుడు ఢిల్లీలో ధర్నా చేస్తామంటే మిమ్మల్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఇప్పటికేనా ఆంధ్రప్రదేశ్ ప్రజలను అయోమయానికి గురి చేయకుండా టిడిపి ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు సహకరించాలని మాజీ సిఎం జగన్ను ఆయన విజ్ఞప్తి చేశారు.

# ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం

గంగమ్మ దేవత దేవస్థానం, కొత్తపేట గ్రామం, చింతకొమ్మ దిన్నె మండలం వైయస్సార్ జిల్లా సంబంధించి నూతన ధర్మకర్తల మండలి నియామకపు నోటిఫికేషన్ ను విడుదల చేయడం జరిగిందని జిల్లా దేవాదాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ, కడప, వైయస్సార్ జిల్లా వారి వారి యొక్క ద్వారా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున ఆసక్తి గలవారు ఈ నోటిఫికేషన్ నేటి నుండి 20రోజులు లోపల దరఖాస్తులను జిల్లా దేవాదాయశాఖ అధికారి కార్యాలయం కడపలో అందజేయాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి పి సురేష్కుమార్రెడ్డి తెలిపారు.

# విద్యాసామాగ్రి పంపిణీ



వల్లూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని కేబిజె నగర్ ప్రాథమిక పాఠశాల నందు పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు, శనివారం కాజీపేట జూనియర్ ఆర్థిక శాస్త్రం లెక్చలర్ భాను పార్వతి సహకారంతో విద్యార్థులకు నోట్బుక్స్ పెన్స్, పెన్సిల్స్, పలక విద్యా సామాగ్రి అందజేశారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సివి సురేం ద్ర మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా ఆనందకరంగా ఉందని లెక్చరర్ భాను పార్వతిని అభినందించారు, లెక్చరర్ భాను పార్వతి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ప్రతిరోజు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు చెప్పిన అంశాలన్నీ శ్రద్ధగా విని ఉన్నత విద్యను అవలంబించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవుని మనుగడకు ప్రాణం మొక్కలే



వల్లూరు మేజర్ న్యూస్ కాలుష్యాన్ని తగ్గించి మానవాళి మనుగడకు ఆధారమైన పర్యా వరణ పరిరక్షణకు కృషి చేయాలని వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు, మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేప, నేరేడు, ఉసిరి, చింత మొక్కలను నాటిన కేజీబీ ప్రిన్సిపాల్ నసీం మునిషా, మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చోట ప్రతి ఒక్కరూ మొక్కలునాటే కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చారు, మానవుడి మనుగడకు ప్రాణం పోసేది మొక్కలేనని అన్నారు, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ సభ్యులు మాధవరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రమాదేవి, వెంకట సుదర్శన్, వీరనారాయణ, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రెటరీ కొప్పల చిట్టిబాబు, కేజీబీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధ్యాన సాధనపై అవగాహన సదస్సు




రైల్వేకోడూరు మేజర్ న్యూస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రామ చంద్రమిషన్ వారి అధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు మూడు రోజులు పాటు ధ్యాన సాధన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధన ప్రతి ఒక్క విద్యార్థికి అవసరమని ఆయన అన్నారు. విద్యార్థులు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.నరసింహ మూర్తి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కె. ప్రసాద్ వర్మ, చంద్రమోహన్ రాజు, రాజేశ్వరి, లక్ష్మిదేవి, వెంకట సుబ్బమ్మ,యస్.మస్తాన్ సాహెబ్, పి.పుల్లమరాజు, మిషన్ తరపున ఆర్. విజయ్ కుమార్, శ్రావణ కుమార్, ట్రైనర్ సి.పవన్కుమార్ పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థినిలకు పుస్తకాలు పంపిణీ



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక జడ్పీ బాలికల ప్లస్2 లోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. శనివారం ప్లస్2 ప్రాంగణంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ చెరుకూరు శ్రీనివాసులు చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చెరుకూరు శ్రీనివాసులు మాట్లా డుతూ విద్యార్థుల భవిష్యత్తు ప్రయోజనాల దృష్ట్యా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మొదటి సారి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలతో పాటు బ్యాగులు కూడా ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. ప్రస్తుతం నోటు పుస్తకాలు మాత్రమే పంపిణీ చేశారని, త్వరలోనే పాఠ్య పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు. అలాగే విధ్యార్థుల ఎన్రోల్మెంట్ కూడా గతంలో కంటే పెరిగిందని, ఫలితాలు మెరుగైనట్లు వెల్లడించారు. విధ్యార్థులు క్రమం తప్పకుండా హాజరై అధ్యాప కులు బోధిస్తున్న పాఠ్యాం శాలపై శ్రద్ధగా చదివి, మంచి ఫలితాలు సాధిం చాలని కోరారు. తల్లిదం డ్రులు, అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్య క్రమంలో పిజీటీ అధ్యాపకులు గురునాథ్ రెడ్డి, వెంకట్, రమేష్, సురేష్, పద్మావతి, రెడ్డిసాయి, రాధ తదితరులు పాల్గొన్నారు.

# పిఓపి వినాయక ప్రతిమలతో పర్యావరణానికి ముప్పు

## ఆర్డీవో హరిప్రసాద్ సూచన



మదనపల్లె,మేజర్ న్యూస్ : పిఓపి వినాయక ప్రతిమల ఏర్పాటుతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని మదనపల్లె ఆర్డీవో హరిప్రసాద్ సూచించారు. శనివారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు విద్యార్థునులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పర్యావరణహిత మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాలను మాత్రమే వాడాలని,పీఓపీ,కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలు వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన కల్పించారు.చట్ట ప్రకారం నడుచుకోవాలని, వినాయక చవితి ఉత్సవాలకు ప్రతీ ఇంటిలో మట్టి గణపతితో జరుపుకోవాలని అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. విద్యార్థునులు పిఓపి విగ్రహాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వారి కుటుంబ సభ్యులకు, ప్రజలకు వివరించా లన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ హరిప్రసాద్, ఎంపిడిఓ భానుప్రసాద్, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగురెడ్డెప్పరెడ్డి, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా నేడు బండలాగుడు పోటీలు



వేముల మేజర్ న్యూస్: వేముల మండలంలోని స్థానిక భూమయ్యగారి పల్లి గ్రామంలో వెలిసినటువంటి శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత శ్రీశ్రీ శిరిడి సాయి బాబా దేవస్థానంలో నేడు అనగా ఆదివారం గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఒంగోలు జాతి వృషభ రాజములచే రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు వేముల మండలం జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి పేర్కొన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ ఉదయం ఏడు గంటల నుండి గణపతి దత్తాత్రేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, షిరిడి సాయిబాబా వారికి రుద్రాశ్రీ సూక్త పురుష సూక్త విధానముగా అభిషేక విశేష పూజ కార్యక్రమం లు పురోహితులు గడియారం కిరణ్ కుమార్ శర్మ,ప్రకాష్ అధ్వర్యంలో జరుగుతాయని, ఉదయం 11 నుండి అన్నదాన కార్యక్రమంను స్థానిక ప్రజలు అధ్వర్యంలో ఏర్పాటు చేశారని అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి వృషభ రాజములచే బండలాగుడు పోటీలు జరుగుతాయి అని మొదటి బహుమతి లక్ష, రెండో బహుమతి రూ.80వేలు, మూడో బహుమతి రూ.60వేలు నాలుగో బహుమతి రూ.50వేలు ఐదవ బహుమతి రూ.40వేలు ఆరవ బహుమతి రూ.30వేలు ఏడవ బహుమతి రూ.20వేలు ఎనిమిదో బహుమతి రూ.10వేలు ప్రతి వృషబరాజములకు కన్సలేషన్ బహుమతి ఉంటుంది అన్నారు.

# స్టాప్ డయేరియా ప్రోగ్రాం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మున్సిపాలిటీలో స్టాప్ డయేరియా ప్రోగ్రాంలో భాగంగా దోమల నివారణ పరిశుభ్రత కార్యక్రమం గురించి సెయింట్ ఆన్స్ స్కూల్లో అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మున్సి పల్ కమిషనర్ పులివెందుల మున్సిపాలిటీలో శనివారం ఉదయం ముద్దనూరు రోడ్ లో ఉన్న సెంటెన్స్ స్కూల్లో డయేరియా ప్రోగ్రాంపై మాట్లాడుతూ దోమల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి మరియు దోమకాటు వలన వ్యాపించే డెంగ్యూ మలేరియా జ్వరాలపైన మనతోపాటు మన కుటుంబం కాపాడడం కోసం ఇళ్లలో వాడే ఫ్రిజ్జులు పూల కుండీలు ఖాళీ కొబ్బరి బోండాలలో చేరే నీరు వంటి వాటిలో ఎక్కువ రోజులు నిల్వ ఉండే నీటిలో లార్వా తయారవుతుందని తద్వారా లార్వా వృద్ధి చెంది దోమలు తయారవు తాయని అవి మన ఇళ్లలోనే దోమలు పెరుగుదలకు మనమే ద్రోహం అవుతున్నామని విషయాలు స్పష్టంగా విద్యార్థులకు అవగాహన కల్పించి తద్వారా దోమల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. కలుషిత నీరు ఆహారం వలన టైఫాయిడ్, డయేరియా ఒంటి వ్యాధులు వస్తాయని విద్యార్థులు పరిశుభ్రత పాటించే విధంగా వారికి తగు సూచనలు ఇచ్చి వాటిని తప్పకుండా పాటించాలని వారికి తెలియజేయడమైనది. అవగాహన కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ టి మురళీధర్ సానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# గండిక్షేత్రం పవిత్రతను కాపాడుతాం

## టిడిపి యువనేత పోతిరెడ్డి శివ



వేంపల్లె మేజర్ న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం పవిత్రతను కాపాడుతామని తెలుగుదేశం పార్టీ యువనేత, ఇడుపులపాయ యూనిట్ ఇంఛార్జి పోతిరెడ్డి శివ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో గండి క్షేత్రం నందు అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారిపై విచారణ జరిపి, ట్రాన్స్ఫర్ చేయడం జరిగిందని, గండి క్షేత్రంలో జరిగిన అరాచకాలపై కూడా విచారణ చేపడతామన్నారు. గండిలోని పూజారులు నివసించే కొద్ది దూరంలో ఓ వ్యక్తి ఉరేసుకుని చనిపోయాడని, ఆ వ్యక్తి శవాన్ని కాల్చారని తెలిపారు. బ్రహ్మణ సాంప్రదాయం ప్రకారం పెళ్లికాక మునుపు చనిపోతే భుడుస్తారు.. కానీ అలా జరగలేదని, ఆ శవాన్ని కాల్చారని తెలిపారు. ఉరేసుకుని చనిపోయిన సంఘటనపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదన్నారు. చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు కూడా అక్కడి నుంచి వెళ్లిపోయారన్నారు. ఉరేసుకుని చనిపోయిన ఘటనపై, కుటుంబ సభ్యులు వెళ్లిన వాటిపై చాలా మందికి అనేక రకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, వీటిపై వెంటనే విచారణ జరిపించేందుకు, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, టిడిపి ఇంఛార్జి రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి గండి దేవస్థానం పవిత్రతను కాపాడుతామని చెప్పారు.

# నిత్యవసర సరుకులు వితరణ



బద్వేల్ మేజర్ న్యూస్: శనివారం సాయంత్రం బద్వేల్ పటణంలోని తెలుగంగ కాలనీలో ఉన్న ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ శ్రీధర్ వారి సిబ్బంది సందర్శించి, ఆశ్రమంలోని వృద్ధులను పరామర్శించి వసతులను పరిశీలించి, వృద్ధులకు అవసరమైన నిత్యవసర సరుకులను, నేడు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ ఆవిరిభవ దినోత్సవం సందర్భంగా ఆశ్రయానికి బియ్యం, నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగిందని వారన్నారు బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రజలకు అత్యంత చెరువుగా ఉంటూ వారి కోసం అయిన సేవలను ఘనంగా నిర్వహిస్తూ అనేక మంది లబ్ధిదారులకు చేయూతనిస్తూ 117 సంవత్సరాలు మన్నికైన సేవలను ప్రజలకు అందించడం ప్రజలు మా బ్యాంకును విశ్వసించి అనేక మంది ఖాతాదారులు చేరడం రాబోయే రోజులలో ప్రజలకు బ్యాంక్ ఆఫ్ బరోడా సేవలను మరింత గొప్పగా నిర్వహిస్తామన్నారు. ఆశ్రయానికి రాబోయే రోజులలో మరింత సహాయ సహకారాలు అందిస్తామని వారు అన్నారు.

# ఉచితంగా పుస్తకాల పంపిణి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మండల పరిధిలోని చెన్నమరాజు పల్లె లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కడప జిల్లా సగర సంఘము ఆధ్వర్యంలో కడప జిల్లా సగర సంఘము ఉచిత పుస్తకాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సగర జేఏసీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మాదాసు మురళి మాట్లాడుతూ వర్రా మధుసూదన్ పేదవారికి సహా యం చేయడంలో ఎప్పుడూ ముందుంటారని గతంలో కూడా ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేశారని విద్యార్థులకు పూర్తి పుస్తకాలతో పాటు సామాగ్రి ని అందించిన వర్ర మధుసూదన్‌కి కడప జిల్లా సగరం సంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంపాదనే ధ్యేయంగా పెట్టుకో కుండా సహాయ సహకారాలు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందిం చాలని పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ప్రసాదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కడప జిల్లా సగర వైస్ ప్రెసిడెంట్ వరికూటి సుబ్బా రాయుడు సగర ప్రధాన కార్యదర్శి వన్నెంపల్లి వెంకటేష్ ప్రొద్దుటూరు తాలూ కా సగర ప్రెసిడెంట్ నశ్యం వెంకట సుబ్బయ్య చాపాడు మండలం సగర అధ్యక్షులు వరికుటి నాగన్న సీతంపల్లి సగర నాయకులు పేట వెంకటయ్య పెంచలయ్య యానికి సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యా యుడు యోగానంద సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం వల్ల ప్రాణ దానం చేసినట్లేనని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్ తెలిపారు. శనివారము కడప జిల్లాలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల, నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్త వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు జే.బి.వి.ఎస్. ధి ప్రిసర్వర్ సేవ సమితి ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్ నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి మణికంఠ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ కచ్చితంగా 18 ఏళ్లు నిండిన యువత ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. వర్షాకాల ప్రభావంలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ ఇతర విషపూరిత జ్వరాలు వల్ల ఏర్పడిన రక్తం కొరతను రక్త వారోత్సవ కార్యక్రమం ద్వారా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలతో కలిసి ఈ రక్తం కొరతను నిర్మూలించే దిశగా వెళుతున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. మణికంఠ, జే.బి.వి.ఎస్. ధి ప్రిసర్వర్ సేవ సమితి వ్యవస్థాపకుడు ఎన్.ఎస్.ఎస్ వాలంటీరైన అశోక్ తనకు 18 ఏళ్లు నిండిన తర్వాత నుంచి రక్తదానం చేస్తూ వస్తున్నానని ఇల ఇప్పటివరకు తొమ్మిదవ సార్లు రక్తదానం చేశానని చెప్పారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు, నెహ్రూ యువ కేంద్రం ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాలలో ఆరోగ్య పరీక్షలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మండలంలోని కామానూరు పీహెచ్‌సీ పరిధిలోని అమ్మ నాన్న, విజయే శ్వరి,శ్రీ వీరబ్రహేంద్ర కొవ్వూరు వృద్ధాశ్రమాలను లను శనివారం వైద్యాధికారులు డాక్టర్ హనీఫ్ బాబా, డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఉన్న పెద్దల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని అవసరమైన వారికి మందులు సలహా సూచనలు చేసి అక్కడ వసతులు ఎలా ఉన్నది చూసి ఆశ్రమ నిర్వాహకులకు సలహా సూచనలు చేసి ఆహారం మంచినీటి వసతులను పరిసరాలను గమనించారు. ఓల్డ్ ఏజ్ హోమ్ స్క్రీనింగ్ ప్రోగ్రాం లో 208 మందికి పరీక్షలు చేయడం జరిగింది. సీజనల్ వ్యాధులు మలేరియా డెంగీ గురికాకుండా డైయేరియా రాకుండ తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి చెప్పడం జరిగింది సీహెచ్ఓ కృష్ణమ్మ సూపర్ వైజర్ బిఏ వర ప్రసాద్ చంద్రకళ సీహెచ్ఓలు దివ్య లక్ష్మి నరసింహ శిరీష ఏయన్‌యం దీప్తి సుప్రజ ఉమారాణి హెల్త్ అసిస్టెంట్ శీను సుబ్బయ్య ఆశా కార్యకర్తలు పోలమ్మ మేరీ విజయ అనురాధ లక్ష్మిదేవి పుష్ప సుజాత వరలక్ష్మి జ్యోతి భాగ్యమ్మ డిఈఓ ప్రసన్న ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఐచర్ బోల్తా అక్కదేవతల విగ్రహాలు, ధ్వజస్తంభం ధ్వంసం





లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని దిగువపల్లి గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న అక్కదేవతల గుడిలో ప్రతిష్ట చేసేందుకు ఆళ్లగడ్డ నుండి ధ్వజస్తంభం, అక్కదేవతల విగ్రహాలు తీసుకొస్తుండగా ముత్తుకూరు సమీపాన ప్రమాదవశాత్తు ఐచర్ బోల్టోపడి ధ్వజస్తంభం విరిగిపోవడం ఏడు అక్కదేవతల విగ్రహాలు పగిలిపోయాయని గ్రామస్తులు తెలిపారు. ధ్వజస్తంభం కోసం చాపల గణపతి కుమారుడు శివశంకర్ 67వేలు, ఏడు అక్కదేవతల విగ్రహాలు కోసం బోర్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి రూ.33 వేలు అందజేశారు. ఐచర్ ప్రమాదానికి గురైన సమయంలో అందులో గ్రామానికి చెందిన కేతిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, గంగాధర్ యాదవ్, చాపల శివ శంకర్ కేతిరెడ్డి గణేష్ కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్నారు. వీరంతా క్షేమంతా బయటపడడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# చంద్రన్నా రాజంపేట పై దృష్టి సారించరూ!

మొదటిపేజీ తరువాయి

అర్థమయ్యే జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: నేను గొప్ప అంటే నేను గొప్ప,మా నాయకుడు ఇన్‌చార్జి అంటే కాదు మా నాయకుడే ఇన్‌చార్జి మా మాట వినాలి అంటే కాదు మా మాట వినాలి ఇలా రాజంపేట నియోజకవర్గం లో నాయకుల పెత్తనం టిడిపి కార్యకర్తలతో, అధికారులకు కూడా తీవ్రంగా తలనొప్పులు తీసుకొస్తున్నాయి. గత ఎన్నికలకు ముందు టిడిపి రాజంపేట ఇన్‌చార్జిగా బత్యాల చెంగల్ రాయుడు నియమితులయ్యారు. అయితే ఆఖరి నిమిషంలో సమీకరణాల కారణంగా రాజంపేట టిడిపి అభ్యర్థిగా మాత్రం సుగవాసి సుబ్రహ్మణ్యం బరిలోకి దిగడం, వైసిపి అభ్యర్థి చేతిలో ఓటమిపాలవ్వడం జరిగిపోయాయి. అయితే ఓడిపోయిన అభ్యర్థి ఇన్చార్జిగా ఉంటారనే ఉద్దేశంతో సుగవాసి అనుచరులు ఆయనను ఇన్‌చార్జిగా సంబోదిస్తూ పత్రిక ప్రకటనలు ఇవ్వడమే కాకుండా బ్యానర్లు సైతం ఏర్పాటు చేశారు. అయితే తాను రాజంపేట ఇన్చార్జిగా ఇంకా కొనసాగుతున్నట్లు పార్టీ నుంచి కొత్త ఇన్‌చార్జి ఎవరనేది ఇంకా ప్రకటన రాలేదని బత్యాల చెంగల రాయుడు వర్గం చెపుతుంది. కార్యక్రమాలలోనూ పత్రికా ప్రకటనలలోనూ రాజంపేట ఇన్చార్జిగా బత్యాల నే సంబోధిస్తున్నారు. అయితే ఇదే విషయంపై పదేపదే అనేక సందర్భాలలో రాజంపేట పై పెత్తనం కోసం చేస్తున్న ఆరాటం పోరాటం గత ఎన్నికలలో చేసి ఉంటే రాజంపేటలో విజయం సాధించేదని పలువురు కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు రాజంపేట పై పెత్తనం ఎవరిదో తెలియక కార్యకర్తలు ఎవరు దగ్గరికి వెళ్లాలో తెలియక నలిగిపోతున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిందన్న ఆనందం కూడా లేకుండా ఎవరికి దగ్గరగా ఉన్న అనుచరులకు వారు పనులు చేయాలని అధికారులపై ఒత్తిడి తెచ్చి ఉండడంతో టీడీపీకి పని చేసిన కార్యకర్తల్లో చాలామంది తీవ్రంగా నష్టపోయే అవకాశం కనిపిస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యంగా మండలాల పరిధిలో చిన్న చిన్న నియామకాలు కూడా నాయకులందరూ ఫోన్ చేసి తమ వారి కంటే తమ వారి కంటూ పైరవీలు చేయడంతో ఎవరికి చేయాలో తెలియక అధికారులు కూడా తలలు పట్టుకున్నారు. మరి కార్యకర్తల మనోభావాలతో పని లేకుండా పార్టీ భవిష్యత్తు గురించి ఆలోచించకుండా ఇలా పెట్టడం కోసం టిడిపిని పరేషాన్ లో పెడుతున్న ఈ తికమక వ్యవహారానికి అధినేత చంద్రబాబు నాయుడు త్వరగా ఫుల్ స్టాప్ చేయాలని లేదంటే భవిష్యత్తులో కూడా రాజంపేటలో టిడిపి గెలుపు అవకాశాలు కనుచూపుమేరలో కల్పించమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**అధికారులపై ఒత్తిడి**

తాము చెప్పినట్లే వినాలంటూ అధికారులపై నాయకులు ఒత్తిడి తెస్తుండడంతో ఒక పెళ్ళానికి నలుగురు మొగుళ్ళు గా రాజంపేట పరిస్థితి తయారయింది. ఇంటికి ఒక యజమాని ఉంటే సంసారం హ్యాపీగా సాగుతుంది కానీ నలుగురు పెద్దలు ఉంటే కుటుంబం తో పాటు కుటుంబాన్ని నమ్ముకున్న వాళ్ళు కూడా నష్టపోయే అవకాశం ఉంది. అలాగే రాష్ట్రమంతా ఘనవిజయం సాధించిన టిడిపికి రాజంపేటలో ఓటమి ఎదురైందంటే అందుకు ప్రధాన కారణం నాయకుల ఇష్టారాజ్యమే. తమ నిర్లక్ష్యంతో ఘోరపరాటమిపాలైన నియోజకవర్గంలో అధికారంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోకుండా ఇలా కార్యకర్తల మనోభావాలతో ఆడుకుంటున్న నాయకులపై అధిష్టానం ఏదో ఒక నిర్ణయం తీసుకొని సమర్థుడైన నేత ఒక్కరికే పగ్గాలు అందిస్తే భవిష్యత్తులో గెలుపు అవకాశాలు ఉండే అవకాశం ఉంది. మరి నాయకుల తీరుతో ఏటు వెళ్లాలో తెలియక క్రాస్ రోడ్ లో నిలబడి ఎదురుచూస్తున్న ప్రయాణికుల్ల రాజంపేట నియోజకవర్గ కార్యకర్తల పరిస్థితి తయారయింది. మరి అధిష్టానం చొరవ చూపి కార్యకర్తలకు గమ్యం చూపిస్తుందో లేక గాలికి వదిలేస్తుందో వేచి చూడాలి.

**దేవుని సన్నిధిలోను పోటాపోటీ**

నందలూరు సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నాడు జరిగిన కళ్యాణ మహోత్సవంలో కూడా టిడిపి నాయకులు ఎవరికి వారుగా స్వామివారికి వేరుగా ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించడం గమనార్హం. ఈ సమర్పించిన విషయంలో కూడా ఎవరికి వారి కార్యకర్తలు పత్రిక ప్రకటనలో కూడా తమ నాయకుడే టిడిపి ఇన్‌చార్జ్ అంటూ ప్రకటనలు ఇవ్వడం గమనార్హం. మరి ఎవరు ఇన్‌చార్జ్ అని కార్యకర్తలతో పాటు, అధికారులు కూడా అర్థం కాక ఇదేమి ఖర్మ రా దేవుడా అనుకుంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి అధిష్టానం రాజంపేట పై ఎప్పుడు దృష్టి పెడుతుందో, ఎప్పుడు రాజంపేట కార్యకర్తలకు మంచి రోజులు వస్తాయో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఇక్కడ మాత్రం తెలుగు తమ్ముళ్ల అంధకారాన్ని ఎప్పుడు తొలగిస్తారో తెలియదు కానీ ఇన్‌చార్జ్‌ల పేరుతో రాజంపేటలో జరుగుతున్న రాజకీయంతో కార్యకర్తల్లో ఛార్జింగ్ లేకుండా పోతున్నది అనేది ముమ్మాటికి సత్యం. మరి టిడిపిని గాడిలో పెట్టేందుకు అధిష్టానం త్వరితగతిన చర్యలు చేపడుతుందో లేక ముఖమాతానికి పోయి మొదటికే మోసం తెచ్చుకుంటుందో వేచి చూడాలి. మొత్తానికి టిడిపి నాయకుల మధ్య ఉన్న గిల్లికజ్జాల తో వైసీపీకి కష్టపడకుండానే విజయం దక్కినా, ఇప్పుడు కూడా ఏమాత్రం శ్రమ లేకుండా వీరి గిల్లికజ్జాలను హాయిగా ఎంజాయ్ చేస్తున్నారు.

# శిథిలావస్థలో కడప పాత బస్టాండ్

మొదటిపేజీ తరువాయి

గురౌతున్నారు. కొంత మంది ఎక్కడ పడితే అక్కడ మల మూత్రాలు విసర్జించడంతో దుర్వాసన వస్తోందని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు గత 40 సంవత్సరాలుగా ఈ బస్టాండ్ నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది ఇక విషయానికొస్తే కడప ఒన్ టౌన్ దగ్గర ఉన్న పెద్ద గడియారం ప్రాంతం ఒకప్పుడు బస్టాండ్‌గా ఉండేదని ఆ టవర్ చుట్టూ బస్సులు నిలబడేవని అక్కడున్న గడియారం టైం చూసుకుని బస్సులు బయలుదేరే వని స్థానిక వృద్ధులు చెబుతున్నారు. ఆ తర్వాత బస్టాండ్‌ను బుగ్గ వంక దగ్గరకు మార్చడం జరిగిందంటున్నారు ప్రస్తుతం ఉన్న కడప పాత బస్టాండ్ రాయలసీమకు నడిబొడ్డున ఉన్నందున సీమకు తల మానికంగా మారింది ఇక్కడ నుంచే కర్నూలు, అనంతరం, చిత్తూరు నెల్లూరు జిల్లాలకు బస్సులు వెళ్ళేవి, తర్వాత కొత్త బస్టాండ్ ను ఏర్పాటు చేయడంతో ముఖ్య నగరాలకు, జిల్లాలకు ప్రయాణికులు వెళ్లేందుకు ఇక్కడ బస్సులు అందుబాటులో ఉన్నాయి. ఈ ఆర్టీసీ కొత్త బస్టాండ్ నుంచి బస్సులు అన్ని వేళలా ఉంటాయి. ఇక పాత బస్టాండ్ విషయాని కొస్తే ఇక్కడ నుంచి రాయచోటి, రాజంపేట, బద్వేలు, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల ప్రాంతాలకు వెళ్లే బస్సులు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయి. అయితే బస్టాండ్ పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. కడప కేంద్రంలోనే బస్టాండ్‌కు ఇలాంటి దుస్థితి ఉంటే ఇక మండల స్థాయిలో ఉన్న బస్టాండ్‌ల పరిస్థితి ఎలావుంటుందో అర్థం చేసుకోవచ్చుని పలువురు భావిస్తున్నారు ప్రయాణికులకు చార్జీల భారం రోజు రోజుకు పెరుగుతోంది అయినప్పటికీ ప్రయాణికులకు మాత్రం సరైన సౌకర్యాలు లేక పోవడం పట్ల పలువురు అసంతృప్తిని, అసహ నాన్ని వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా కడప పాత బస్టాండ్ తీరు మాత్రం మారలేదని అభివృద్ధి చెందలేదని పలువురు విమర్శిస్తు న్నారు అయితే గత రెండేళ్లుగా కడప సుందరీకరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న నగర పాలక సంస్థ కమిషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్ చేస్తున్న అభివృద్ధి పనులు, ఆయన చేస్తున్న కృషి నగర ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి కడప నగరంలో రోడ్లు వెడల్పు, డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరచడం, ప్రధాన సర్కిళ్ల సుందరీకరణ కమీషనర్ పని సంకల్పాని నిదర్శనంగా చెప్పవచ్చు.రాజకీయాలకు అతీతంగా తన చిత్తశుద్ధిని ప్రదర్శిస్తూ ఆయన చేస్తున్న కృషిని చూసి స్థానికేతరులు సైతం తమ ప్రాంతానికి కూడా ఇలాంటి పనిచేసే అధికారులు వస్తే బాగుంటుందని కోరుకుంటున్నారు కాబట్టి సదరు కమీషనర్ ప్రవీణ్ చంద్ పాత బస్టాండ్ మీద కూడా దృష్టి సారించి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు ప్రయాణికులకు బాతు రూం లు టాయిలెట్లు ఏర్పాటు చేసి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

## ప్రజలు ఇచ్చిన షాక్ తో మతిభ్రమించి జగన్ రెడ్డి

**పోతుగుంట రమేష్ నాయుడు**



రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజంపేట బిజెపి కార్యాలయంలో శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజలు ఇచ్చిన షాక్ నుంచి ఇంకా తీరుకున్నట్టు లేరు మతిభ్రమించి మాట్లాడుతూ వారు నిన్న వినుకొండలో మైనార్టీ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కొట్టుకొని ఒక ఒకరు చనిపోవడం జరిగింది దీనిని అందరూ కూడా ఇది ఖండిస్తున్నారు కాకపోతే వారిద్దరు కూడా గతంలో వారు పార్టీకి సంబంధించిన వ్యక్తులే మంచి మిత్రులు మీ అవినీతి అరాచక దౌర్జన్య గంజాయి విచ్చలవిడితనానికి పరాకాష్ట ఆ ఇద్దరు కొట్టుకొని ఒకరు చనిపోవడం జరిగింది ప్రభుత్వం వెంటనే దాడి చేసిన వ్యక్తిని చట్ట ప్రకారంగా అరెస్ట్ చేయడం జరిగింది. ఇది ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం . ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని అలాగే ఈ నెల 24న ఢిల్లీలో ధర్నా చేస్తానని శుద్దపూస మాటలు మాట్లాడినాడు ఒకసారి గత ఐదు సంవత్సరాల్లో మీరు చేసిన పరిపాలన వెనుక తిరిగి చూసుకుంటే మీకు తెలుస్తుంది మీరు ఏం చేస్తారో ఉదాహరణకు కొన్ని మీ ముందు ఉంచుతాను సొంత పార్టీ ఎంఎల్సీ ఒక దళితుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసినపుడు ఢిల్లీ వీధుల్లో ధర్నా ఎందుకు చేయలేదు జగన్ అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామినాథ స్వామి పట్టు వస్త్రాలు సమర్పించిన బత్యాల



నందలూరు, మేజర్‌న్యూస్ : నందలూరు శ్రీ స్వామినాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నాడు జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు సమర్పించారు. ఈ కళ్యాణానికి పట్టు వస్త్రాలతో విచ్చేసిన బత్యాల గారిని ఆలయ వేద పండితులు పూర్ణ కలశంతో ఘన స్వాగతం పలికారు., ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ సౌమ్యనాథ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదమంత్రాలతో శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు బత్యాల గారి అభిమానులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



పుల్లంపేట, మేజర్‌న్యూస్: కుటుంబ కలహాలు ఒక వ్యక్తి నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. తల్లిదండ్రులు మందలిస్తారని భయంతో తన నిండు నూరేళ్ల జీవితానికి ఉరివేసుకొని ముగింపు పలికాడు మల్లు రామానుజుల రెడ్డి(31). వివరాల్లోకెళ్తే పుల్లంపేట మండలం దలవాయిపల్లి గ్రామానికి చెందిన మల్లు ఆంజనేయ రెడ్డి తన ఇరువురు కుమారులను, భార్యను జీవనోపాధి కొరకు గల్ఫ్ దేశమైన కువైట్ కు పంపించాడు అయితే అనారోగ్య కారణంగా తన పెద్ద కుమారుడు ఇంటికి రాగా అతనిని చూసుకోవడానికి భార్య కూడా ఇంటికి వచ్చింది. కానీ రెండవ కుమారుడైన మల్లు రామానుజులరెడ్డి పది సంవత్సరాలుగా కువైట్లోనే ఉండేవాడు. ఇన్ని రోజులు కువైట్లో ఉన్నా డబ్బులు పంపకపోవడంతో డబ్బులు పంపమని తల్లిదండ్రులు మందలించేవారు. కువైట్లో పరిస్థితులు అనుకూలించకపోవడంతో అకామ కొట్టించుకోవడానికి డబ్బులు కూడా లేక చట్ట విరుద్ధంగా కువైట్లో ఉండేవాడు మల్లు రామానుజుల రెడ్డి . ఈ నేపథ్యంలో ఇటీవల కువైట్ ప్రభుత్వము చట్టవిరుద్ధంగా ఉన్నవారికి క్షమాభిక్ష ప్రకటించి దేశం విడిచి వెళ్లి పొమ్మని చెప్పడంతో మల్లు రామానుజుల రెడ్డి స్వదేశానికి చేరుకున్నాడు. అయితే స్వదేశానికి చేరుకున్నా తల్లిదండ్రులు మందలిస్తారని ఇంటికి రాకుండా బయటే ఉండేవాడు. ఈ నేపథ్యంలో శనివారం ఏం జరిగిందో ఏమోగానీ తెల్లవారేసరికి పుల్లంపేట మండలం అనంతం పల్లె గ్రామ సమీపంలోని కోటకొండ ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో చెట్టుకు ఉరివేసుకొని శవమై కనిపించాడు. కుటుంబాన్ని పోషించే కుమారుడు శవమై కనిపించేసరికి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తమై రాజంపేటకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘురాం తెలిపారు.

# కోమటివాని చెరువు ప్రక్షాళనకు చర్యలు చేపట్టండి

## మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణ నడి బొడ్డున ఉన్న కోమటివానిచెరువులో వ్యర్థపదార్థాలు,ప్లాస్టిక్ వ్యర్థాలు, జంతు కళేబరాలు వేయుటవల్ల నీరుకలుషితమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మదనపల్లిటౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతి రావు, కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ చెరువులో పెద్దఎత్తున చెత్తాచెదారం పేరుకుపోయి అందులో నుండి వెలుగుతున్న దుర్గంధంతో కట్టరోడ్డుపై ప్రయాణం చేసే వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. కనుక పురపాలక సంఘం అధికారులు వెంటనే చర్యలు తీసుకోని చెరువులోని వ్యర్థాలు తొలగించి అంటువ్యాధుల బారిన ప్రజలు పడకుండా కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ని కలిసిన నాగమునిరెడ్డి



సిద్ధవటం మేజర్ న్యూస్ రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి అండ్లూరి నాగ ముని రెడ్డి తెలుగుదేశం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను శుక్రవారం ఉండవల్లిలో తన నివాసంలో వివిధ సమస్యల పైన మంత్రి దృష్టికి తీసుకెళ్లి నట్లు పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధవటం మండలం కడపాయ పల్లె పెన్నానది పరివాహ ప్రాంతాల్లో ఉన్న రైతుల భూములు వరద బీభత్సంలో కోతకు గురైన రైతు కుటుంబాలు ఆదుకోవాలని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలియ జేశారు వైయస్సార్ పార్టీలో అక్రమంగా కేసులు పెట్టిన మన పార్టీ కార్యకర్తలకు పూర్తిగా కేసులు తీసివేస్తున్నట్లు మంత్రి తెలియజేశారని అన్నారు మాచుపల్లి, ఖాదర్ బంగ్లా వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని తెలియజేసినట్లు అన్నారు సిద్ధవటం మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల గురించి అన్ని వివరాలు తెలియ జేశామని అన్నారు.

# మాయాబజార్ ఫిల్మ్ స్టూడియో ప్రారంభించిన నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పురప్రజలు మాయాబజార్ స్టూడియోను సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొర్రపాడు రోడ్డులో ఖాదర్‌భాష, మస్తాన్ వలి, ఖాజా హుస్సేన్ ఏర్పాటు చేసిన మాయాబజార్ ఫిల్మ్ స్టూడియోను ఆయన ప్రారంభించారు. అనంతరం మాయాబజార్ ఫిల్మ్ స్టూడియో యాజమాన్యం ఖాదర్ భాష, మస్తాన్‌వలి, ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ హైదరాబాద్ వంటి మహా నగరాలలో వుండే ప్రీవెడ్డింగ్ షూట్‌కు అవసరమయ్యే స్టూడియోను తాము ప్రజల సౌకర్యార్థం అందుబాటు ధరలలో అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి అధికార పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి వివిస్ ముక్తియార్, టిడిపి పార్టీ అధికార కార్యనిర్వ కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు, ఎండి ఆయూబ్ ఖాన్, మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి, గోపవరం లక్ష్మణ్, రోటరీక్లబ్ అధ్యక్షులు బాల సూర్యారావు, బద్రిపల్లి స్వామి, ఫోటోగ్రఫీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాయబ్, పెద్ద ఎత్తున నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# రషీద్ హత్యకు రాజకీయ రంగు పులమడం సరికాదు

## ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ అపరిపక్వతతో కూడినవని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల వినుకొండలో జరిగిన రషీద్ అనే వ్యక్తి హత్య కేవలం వ్యక్తిగత కక్షల మేరకే జరిగిందని, దానికి కూడా రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా గడవకముందే ప్రభుత్వంపై నిందలు మోపడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ ను నమ్మే స్థితిలో లేరని, అందువలనే ఆయన 151 నుండి 11 సీట్లకు పడిపోయారని విమర్శించారు. చంద్రబాబు శాంతి కాముకుడని, శాంతి యుత పాలనే తప్ప కక్ష పూరిత రాజకీయాలు వుండవని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ కౌన్సిలర్లు జంబాపురం రామాంజనేయ రెడ్డి, అంజి, ఎర్రన్న పాల్గొన్నారు.

# జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబును కలిసిన

## యల్లటూరు శ్రీనివాస రాజు



నందలూరు మేజర్ న్యూస్ శనివారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ పొలిటికల్ సభ్యులు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబును మర్యాదపూర్వ కంగా కలిసిన రాజంపేట జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంఛార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గ స్థాయిలో పార్టీని ఇంకా బలోపేతం చేయడానికి కృషి చేయాలని గ్రామ గ్రామాన మరింత విస్తరింప చేయాలని నాగబాబు తెలిపారు.

# మట్టి విగ్రహాలనే వాడుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం

## ఎంపీడీవో రామకృష్ణ



కలికిరి మేజర్ న్యూస్ వచ్చే వినాయక చవితి పండుగకు ప్రజలందరూ మట్టి విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడదామని ఎంపీడీవో రామకృష్ణ సిబ్బందికి సూచించారు. శనివారం మండల ప్రజా పరిషత్ , కలికిరి నందు పర్యావరణ హిత మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాలను మాత్రమే వాడాలని, పిఓపి, కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాల వాడకము వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి అవ గాహన కల్పించి చట్ట ప్రకారం నడుచు కోవాలని, వినాయక చవితి ఉత్సవాలను ప్రతీ ఇంటిలో మట్టి గణపతితో జరుపుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ట్రాన్స్‌కో, ఏఈ రెహమాన్, మండల విద్యాధికారి కరిముల్లా, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక మొహరం



అట్లూరు,మేజర్ న్యూస్: త్యాగానికి ప్రతీకగా నిలిచే మొహరంను అట్లూరు మండల పరిధిలోని వేములూరు గ్రామంలో దాదాపు 15 సంవత్సరాలు తర్వాత మొహరం పండుగను నిర్వహిస్తున్నారు ఐదు రోజులు పాటు వేడుకలు నిర్వహిస్తున్నారు. పీర్ల కొట్టం ఎదురుగా అగ్ని గుండం ఏర్పాటు చేసి భక్తుల అగ్నిగుండంలోకి ప్రవేశించి స్వామి వారి దర్శనం కోసం వచ్చిన వారు మొక్కలు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రముఖ రైల్వేకాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకుడు సూర్యనారాయణ రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, టిడిపి యువనాయకుడు గురుప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించండి

## - మంత్రి నారా లోకేష్‌ను కోరిన మార్పూరి రమేష్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని శనివారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్ అమరావతి లోని మంత్రి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహాయ,సహకారాలు అందించాలని, మదనపల్లి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పరిశ్రమలు ఏర్పాటుతోపాటు వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని విన్నవించానన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన యువత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి కొండంత ఆశలతో ఎదురుచూస్తున్నారని, వారి ఆశలు నెరవేర్చాలని విజ్ఞప్తి చేశామన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు నిరుద్యోగులను అన్నివిధాలుగా ఆదుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు.

# బాల్యం నుంచే క్రమశిక్షణ అలవడాలి

## ఎస్ఐ తులసి నాగప్రసాద్



రాజుపాళెం, మేజర్ న్యూస్: సంస్కృతి సాంప్రదాయపట్ల బాల్యంలోనే పిల్లలకు తల్లిదండ్రులు గురువులు అవగాహన కలిగించి నప్పుడే సమాజం, దేశానికి ఉపయోగపడుతుందని రాజుపాళెం ఎస్ఐ పి.తులసి నాగప్రసాద్ పేర్కొన్నారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రొద్దుటూరు డిఎస్పి మురళీధర్ ఆదేశాల మేరకు శనివారం పగిడాల గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు తల్లిదండ్రులకు ఎస్ఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా తులసి నాగప్రసాద్ మాట్లాడుతూ సమాజం పట్ల అవగాహన కల్పించి మంచి మార్గంలో పయనించే విధంగా తీర్చిదిద్ది పిల్లల భవిష్యత్తుకు పాటుపడడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమైంది అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు గురించే నిరంతరం ఆలోచిస్తూ ఉంటారని అన్నారు. విద్యార్థులు కూడా గురువు చెప్పే మాటలు శ్రద్ధగా విని విద్యా బుద్ధులను బాగా ఆకలింపు చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు అనంతరం విద్యతో పాటు ఎస్ఐ అడిగిన ప్రశ్నలకు మంచి జవాబు ఇచ్చిన చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు అందించి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాంధవరెడ్డి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మజ్జిగ చలివేంద్రం, ఉచిత ఆటో సర్వీసులను ప్రారంభించిన అతికారి దినేష్



నందలూరు మేజర్ న్యూస్ నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా వచ్చే వేలాదిమంది భక్తులకు నందలూరు మండల జనసేన నాయకులు కొట్టే శ్రీహరి జనసేన ఎన్ఆర్ఐల మద్దతుతో నందలూరు మండల జనసైనికుల ఆధ్వర్యంలో భారిగా ఎత్తున మజ్జిగ చలివేంద్రం, ఉచిత ఆటో సర్వీసు సౌకర్యం కోసం పెద్ద ఎత్తున ఆటోలను ఏర్పాటు చేసారు. మజ్జిగ చలివేంద్రంను,ఆటో సర్వీసు ను రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ ప్రారంభించారు. ఆనంతరం శ్రీ సౌమ్య నాథ స్వామిని దర్శించి అతికారి దినేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయనను ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్య క్రమంలో సీనియర్ నాయకులు తోట కేదార్ నాథ్, జనసేన నాయకులు గుగ్గిళ్ళ నాగర్జున,ఉల్లి ఉంపేద్ర,కొట్టే హరిష్,మంకు వేంకటేశ్,నరసింహా చెర్రి,మస్తాన్ రాయల్,కొట్టే హరి బ్రదర్స్,డాల,వినయ్,అరుణ,మల్లి జనసైనికులు పాల్గొన్నారు.

# కలసపాడులో ఆదార్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలి

## కేవీపీయస్ జిల్లా కమిటీ డిమాండ్



కలసపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కలసపాడులో ఆధార్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలని మండలంలోని విద్యార్థులు, రైతులు వ్యవసాయదారులు, మండల ప్రజలు ఆధార్ సెంటర్ లేక పోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని రైతులు వ్యవసాయదారులు అడంగల్ వన్ బి. రేషన్ కార్డులు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ లింకులు చేయించుకోవడంలో అనేక ఇబ్బందులు పడుతుంటే సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం కలసపాడులో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు డివై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు కాస్ట్ సర్టిఫికెట్లు గానీ ఆదాయ ధృవీకరణ సర్టిఫికెట్లు బర్త్ డే సర్టిఫికెట్లు ఎక్కడ చేయించు కోవాలనే ఆవేదనలో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకొని కలసపాడు మండలంకేంద్రంలో ఆధార్ సెంటర్ నియమించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహించ నున్నామనిహెచ్చరించారు ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జి సుదర్శన్ అవాజ్ కమిటీ మండల అధ్యక్షుడు హుస్సేన్ పీరా,సుబ్బరాయుడు పాల్గొన్నారు. కాబట్టి తక్షణమే ఆదార్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలని మండల కమిటీ డిమాండ్ చేశారు.

# వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి

## తాళ్లపల్లె పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, ఆహార, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి సూచించారు. శనివారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీ, పాత గండి రోడ్డులో ఉన్న అనాథ వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు వైద్య సేవలు అందించారు. అలాగే డయేరియా బారిన పడకుండా ఉండేందుకు మరగ కాచి చల్లార్చిన నీరు త్రాగాలన్నారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నుంచి రక్షణకు దోమతెర వాడాలని ఆమె వెల్లడించారు. అంతేకాకుండా త్వరగా జీర్ణమయ్యే ఆహారంతో పాటు, శుభ్రమైన నీటిని తీసుకోవాలన్నారు. సిహెచ్ఓ వెంకటరత్నం, హెచ్ఇ షఫిఉన్నిషా, సూపర్వైజర్ వెంకటలక్ష్మి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత టెట్, డియస్సీ తెలుగు క్లాసులు:



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచితంగా టెట్ , డీస్సీ కోచింగ్ ను ఎస్‌జిటి, ఎస్ ఏ తెలుగు వారికోసం ఏర్పాటు చేస్తున్నామని జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రాజేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. క్లాసులకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. తెలుగు సబ్జెక్ట్ ను విద్యా నిపుణులతో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని కోసం 9705432038 నెంబర్ కి కాల్ చేసి తమ పేరును రిజిస్టర్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జులై 22వ తేదీ నుంచి స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లో గల జెవివి కార్యాలయంలో క్లాసులు ప్రారంభం అవుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు మురళీగుప్త, కార్యదర్శి రవిశంకర్, శర్వాణి పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణా కార్యక్రమం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానికి ఎంపిడివో కార్యాలయంలోని వెలుగు మీటింగ్ హాల్ లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రస్తుత పంట పరిస్థితులకు అనుగుణంగా రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామాలలో ప్రస్తుత పంటల యొక్క సంపూర్ణ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఎ. నాగేశ్వర రావు తెలిపారు. ముఖ్యమైన పద్ధతులు, ఆయా పంటలలో పాటించడం వలన పెట్టుబడి ఖర్చు పెరగకుండా అధిక దిగుబడి పొందే విధానాలను రైతులకు తెలియజేయాలన్నారు. వరిలో కాలిబాట తీయడం, వరి పంట మార్పిడి చేసేటప్పుడు అధిక లోతు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తద్వార అధిక దిగుబడి పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎటిసిసి సెంటర్ కోర్డినేటర్ అంకయ్య కుమార్, వరియాజమాన్య పద్ధతుల గురించి తెలిపారు. కెవిపి వనిపెంట సెక్రటరీ శ్రీవిద్య వేరు శనగ పంట యాజమాన్య పద్ధతుల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎడిఎ (ఆర్) యుం. క్రిష్ణమూర్తి, నాలుగు మండలాల ఎ.ఏ.లు, పాల్గోన్నారు.

# విష జ్వరాల నుండి ప్రజలను కాపాడండి

## మాండవ్య నదిని శుభ్రం చేయండి

## మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన న్యాయవాదుల సంఘం



రాయచోటి, మేజర్‌న్యూస్ : విష జ్వరాలకు కారణమైన దోమలను ఉత్పత్తి చేసే కేంద్రంగా మారిపోయిన మాండవ్య నదిని శుభ్రం చేసి విష జ్వరాల బారి నుండి రాయచోటి వాసులను రక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాలని భారత న్యాయవాదుల సంఘం రాయచోటి మున్సిపల్ కమిషనర్ ను శనివారం కలిసి విజ్ఞప్తి చేశారు. భారత న్యాయవాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్ అన్నమయ్య జిల్లా న్యాయవాదుల సంక్షేమ సమితి అధ్యక్షులు రాజకుమార్ రాజు ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్ ఐ.ఏ.ఎల్ న్యాయవాదులు రెడ్డయ్య, హెూమయోన్ భాష చిన్నయ్య అక్బర్ అలీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల క్రితమే మాండవ్య నదీ పరివాహక ప్రాంతాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నట్లు వారు కమీషనర్ కు తెలిపారు . రాయచోటి పట్టణంలోని 30 వేల కుటుంబాల డ్రైనేజీ అంతా కూడా మాండవ్య నదిలో వెళుతోందని దానిని రాయచోటి పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలోని చల్లంపల్లి సమీపంలో నదికి ఇరువైపులా ఉన్న కాలువలు ద్వారా వెళ్లిపోయేటట్లు చేయాలని లేనిపక్షంలో ప్రజలు డెంగ్యూ మలేరియా విష జ్వరాల బారిన పడి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకోలేక ప్రాణాలు కోల్పోతారని వారు తెలిపారు. నదికి ఇరువైపులా ఉన్న కాలువలు పూడికలతో నిండిపోవడం వలన రాయచోటి డ్రైనేజీ నీరంతా కూడా మాండవ్య నదిలో చెరువుల్లాగా తయారైందని కాలువలను తక్షణం కూడికలు తీయించి డ్రైనేజీ నీటిని పట్టణానికి దూరంగా వదిలేయాలని వారు విజ్ఞప్తి చేశారు . డ్రైనేజ్ వాటర్ మాండవ్య నదిలోనికి వెళ్లకుండా చర్యలు తీసుకుని దోమల నివారణ తక్షణం చేపడతామని మున్సిపల్ కమిషనర్ న్యాయవాదులకు హామీ ఇచ్చారు .అదేవిధంగా రాయచోటి పట్టణ డ్రైనేజ్ వాటర్ ను శుభ్రపరిచి నదిలోనికి వదిలేసే ప్రాజెక్టులను భవిష్యత్తులో తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన న్యాయవాదులకు తెలియజేశారు.

# హెల్మెట్ వినియోగంతో ప్రాణ రక్షణ

## లీగల్ సర్వీస్ అథారిటి సెక్రటరీ ప్రత్యూష




కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: వినియోగంతో ప్రాణ రక్షణ కలుగుతుందని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రత్యూష అన్నారు. కడప నగరంలో శనివారం బ్యాంక్ ఆఫ్ బరోడా వారి సౌజన్యంతో లోక్ అదాలత్ కార్యాలయంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ దీనా బాబు, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ శ్రీమతి ప్రత్యూష, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొగ్గుల గురపనాయుడు, బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ జనరల్ మేనేజర్ వివిధ బ్రాంచ్ మేనేజర్లు వారి సిబ్బంది ఆధ్వర్యంలో హెల్మెట్ లేనివారికి దాదాపు 75 మందికి చైర్మన్ గారి చేత పంపిణీ చేశారు. హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం సూచనల మేరకు లీగల్ సర్వీస్ అథారిటీ వారు విజయవంతం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# వాహనాలు తనిఖీ



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని రూరల్ సీఐ బాల మద్దిలేటి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ముద్దనూరు రోడ్డు,రింగ్ రోడ్డు తదితర ప్రాంతాలలో వాహనాలను సిబ్బందితో కలసితనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన లైసెన్సులు బండిలో ఉండాలన్నారు. చిన్నపిల్లలు ఎవరైనా ద్విచక్ర వాహనాల తోలుతూ కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. కార్ డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 8ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒకరు అరెస్ట్



సుండుపల్లి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా సానిపాయ అటవీ ప్రాంతంలో 8ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఒకరిని టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచన మేరకు ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ శుక్రవారం స్థానిక అటవీ శాఖ సిబ్బందితో కలసి సానిపాయ బేస్ క్యాంపు నుంచి రాయవరం మీదుగా ఆవుల దారి, సరస్వతి కటువ, ముదుంపాడు అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేసుకుంటూ వెళ్లారు. లోమోర నిషేధిత అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుంటూ వెళుతూ కనిపించారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టగా, వారు దుంగలను పడేసి పారిపోసాగారు. అయితే టాస్క్ ఫోర్సు సిబ్బందిని వారిని వెంబడించి, ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. మిగిలిన వారు చిమ్మ చీకట్లో కలసి పోయారు. పట్టుకున్న వ్యక్తిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా అత్తిపట్టు, వీరప్పనూరు పంచాయితీకి చెందిన రమేష్ (32)గా గుర్తించారు. అతన్ని అరెస్టు చేసి ఆ ప్రాంతంలో పడి ఉన్న 8ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో నమోదు చేసిన సీఐ సురేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ప్రవేట్ హాస్టల్ పై చర్యలు తీసుకోవాలి

## ఏఐవైఎఫ్ డిమాండ్

పీలేరు మేజర్‌న్యూస్ : పట్టణంలో అనధికారికంగా కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు హాస్టల్స్ నడుపుతూ కనీస మౌలిక వసతులు కూడా లేకుండా బాత్రూం లకు డోర్లు లేకుండా దుర్వాసన వెదజల్లుతూ, అసహ్యకరంగా ప్రైవేట్ హాస్టల్లో నడుపుతున్నారు. అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రుల నుంచి వివిధ పేర్లతో డ్రస్సులకు, యూనిఫామ్ లకు, షూ లకు, టైలకు బెల్ట్ లకు, పుస్తకాలకు నోట్ పుస్తకాలకు, ఐటిఐ పుస్తకాలకు అంటూ నిలువు దోపిడి 2000 నుంచి 10000 వరకు పుస్తకాల సామాగ్రికే వసూలు చేస్తున్నటువంటి పరిస్థితి ఇదే కాక పట్టణంలో స్కూలుబస్సు సౌకర్యం కొరకు 2000 వేల రూపాయలు ,చుట్టుపక్కల ఉన్నటువంటి మండలాల నుంచి వచ్చే పిల్లలకు 5 నుంచి 8 వేల వరకు బస్సు వ్యాన్ చార్జీలువసూలు చేసే పరిస్థితి ఈ ప్రైవేట్ స్కూల్ బస్సు వ్యాన్లకు ఏప్పీ చేసే పరిస్థితి కూడా లేదని వీటిపై ఆర్టీవో అధికారులు కూడా స్పందించాలని కోరారు. అధిక ఫీజులు అయితే ఒలంపియాడ్ ,టెక్నో నాన్, టెక్నో, స్మార్ట్ కిడ్స్ అనే పేర్లతో 20000 నుంచి 80 వేల వరకు పట్టణంలో వసూలు చేసే పరిస్థితి ఉందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి ఎల్ వెంకటేష్, జక్కల వెంకటేష్,లు మండల తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు పట్టణంలో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక మొత్తంలో డబ్బులు లాక్కోవడం కోసం రెసిడెన్షియల్ పేరుతో వసతి గృహాలు నడుపుతూ ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా కార్పొరేట్ స్థాయిలో మధ్యతరగతి కుటుంబాల నుండి ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి ఇక్కడ ఉందన్నారు. ఈ విషయంపై గతంలో కూడా విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన



వారు ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు అదేవిధంగా సాంకేతిక విద్య అభ్యసిస్తున్న కొంతమంది విద్యార్థులు వసతి గృహాలు లేక సౌకర్యాలు లేని హాస్టల్స్ లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి కూడా పీలేరులో ఉందన్నారు ఇంత జరుగుతున్న ఏనాడు కూడా ఫుడ్ ఇన్స్పెక్టర్ వచ్చి విచారణ చేసింది గాని తనిఖీ చేసింది గాని ఎక్కడ లేదన్నారు. హోటల్స్ సైతం వివిధ రకాల పేర్లతో వంటకాలు, నిషేధిత కెమికల్స్ , కలర్స్,టేస్ట్ సాల్ట్, కలుపుతున్న ఫుడ్ ఇన్స్పెక్టర్ మాత్రం నిద్రపోతున్నారని వారన్నారు వీటన్నిటి పైన విచారించి చర్యలు తీసుకోవాలని వారు ఆయన కోరారు, స్పందించిన ఇర్.ఐ. చాణిక్య ఉన్నత అధికారులు తెలియజేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోవాలి :ఎస్‌బిఐ

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: ప్రజల సొంతింటి కల సాకారం చేయాలన్న ఉద్దేశ్యంతో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అందజేస్తున్న రుణాలను ప్రజలు సద్వినియోగం చేస్రుకోవాలని బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీవాణి కిషోర్‌కుమార్, ఏజీఎం శ్రీకాంత్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. కడప నగరంలో ఎస్‌బీఐ మాన్‌సూన్ మ్యాజిక్ పేరుతో హౌసింగ్ లోన్ మేళా ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా బ్యాంకు ఉన్నతాధికారులు మాట్లాడుతూ తాము నిర్వహిస్తున్న హౌసింగ్‌మేళా ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చన్నారు. సెప్టెంబరు 30వ తేదీ వరకు కొనసాగే ఈ మేళాలో రుణానికి సంబంధించి ప్రాసెసింగ్ ఫీజు రద్దు చేశామన్నారు. ప్రజల అవసరాల మేరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇళ్ల నిర్మాణానికే సంబంధించి కాకుండా ఇళ్ల కొనుగోలుకు కూడా తమబ్యాంకు ప్రజలకు తోడ్పాటు అందిస్తోందన్నారు. ఇంటి డాక్యుమెంటేషన్‌ను అందజేస్తే అన్ని పనులు పూర్తి చేసి ఏడురోజుల్లో ప్రక్రియ ముగించేలా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అంతేకాకుండా తమ బ్యాంకు విద్య, వ్యాపార రుణాలను సైతం తక్కువ వడ్డీ రేటుతో రుణాలు అందజేయడం జరుగుతోందన్నారు. స్థానికంగానే కాకుండా ఇతర నగరాల్లో సైతం ఇళ్ల కొనుగోలు చేయదలుకుంటే అందుకు సంబంధించి పనులను కూడా తామే పూర్తి చేసి రుణ మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇళ్ల కొనుగోలు, నిర్మాణదారులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారి సురేష్‌బాబుతోపాటు నగర ప్రముఖులు, బిల్డర్లు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సేకరణ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి

భూసేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఫారెస్ట్, పర్యావరణ, కోర్టు సంబం దిత అంశాలు, అభ్యంత రాలు ఉంటే త్వరితగతిన పూర్తి చేయా లని ఆదేశించారు. జాతీయ రహదారులు, రైల్వే, ఇరిగేషన్, ట్రాన్స్కో, భూగర్భ జల శాఖల అధికారులు రెవెన్యూ అధికారులను సమన్వయం చేసుకుంటూ.. నిర్దేశించిన గడువు లోపు భూసే కరణ పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. అలాగే అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణ పెండెన్సీపై సమీక్షిం చారు. అంతేకాకుండా అన్ని రెవెన్యూ డివిజన్ల పరిధిలోని.. ఆయా ఆర్డీవోలు భూసేకరణ పెండింగ్ పనులను పునః పరిశీలించి వచ్చే సమావేశంలో సాధ్యాసాధ్యాల నివేదికలను సమర్పించాలన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధిం చి జిల్లా పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలనిఆదేశించారు ఇందులో ముందుగా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి పనులు, భూసేకరణ పనుల పెండింగ్, ఇప్పటికే రిలీజ్ చేసిన అవార్డు వివరాలను జిల్లా కలెక్టర్ కు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో.. కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు వెంకటపతి, శ్రీనివాసులు, చంద్రమోహన్, ఎస్డీసి కౌసర్ భాను, ఎన్ హెచ్ ఏఐ పీడి వేణుగోపాల్, జీఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్స్ సీఈ మల్లికార్జున రెడ్డి, ఎస్ఈ వెంకట రామయ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ ప్రభాకర్ రెడ్డి, డీఈ మాధవి, ఆర్ అండ్ బి నేషనల్ హైవే ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, డీఈ శ్రీధర్ రెడ్డి, ఆర్%ు%బి, రైల్వే, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, కలెక్టరేట్ లోని భూసేకరణ, సర్వే ల్యాండ్స్ విభాగం సూపరింటెండెంట్లు, తదితర అధికారులు పాల్గొన్నారు

## ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక



కడప సిటి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కడప జిల్లాఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా టివి5 స్టాఫ్ రిపోర్టర్ కొండా రమణారెడ్డి,99టివి స్టాఫ్ రిపోర్టర్ బెల్లం రాజు ఎన్నికయ్యారు. శుక్రవారం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికలు నిర్వహించారు. ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాసులు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ఏపీడబ్ల్యూజే రాష్ట్ర నాయకుడు పి. రామసుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా సి.పి.రమేష్, రమణారెడ్డి పోటీపడగా రమణారెడ్డి విజయం సాధించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికలో శ్రీనివాసులు పై బెల్లం రాజు పోటీపడ్డారు. ఈ పోటీలో బెల్లం రాజు విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. మిగిలిన కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకుంటా మని తెలిపారు. వీరి ఎన్నిక పట్ల పలువురు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన అధికారులు



బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని కేజీబీవీ విద్యాల యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో నూర్జహాన్, తహసీల్దార్ పుణ్యవతి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ నిర్వాహకులతో వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని, నాణ్యమైన, రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. అనంతరం కేజీబీవీ విద్యాలయంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి, వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. అలాగే రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుని విగ్రహాలు తయారీకి పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, సింథటిక్ పెయింట్స్ వాడిన విగ్రహాలను ప్రభుత్వం నిషేధించిందన్నారు. వీటి వలన కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను కలిసిన వైవియు వీసీ



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: కడప శాసన సభ్యురాలు మాధవి రెడ్డి, కమ లాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైత న్య రెడ్డిలను యోగి వేమన విశ్వవిద్యాల యం ఇన్‌ఛార్జీ వైస్‌చాన్సిలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి కలిసి పుష్ప గుచ్ఛం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. వైవీయూ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ విధానాల ప్రకారం విశ్వవిద్యాలయ ప్రగతికి పూర్తి సహ కారం అందిస్తామని స్పష్టం చేశారని తెలిపారు. విద్యాసంస్థల అభివృద్ధికి తను ఎప్పుడు ముందుంటానని చెప్పారన్నారు. కమలాపురం ఎమ్మెల్యే తండ్రి పుత్తా నరసింహారెడ్డిలను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. విశ్వవి ద్యాలయ అవసరాలు జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. వారు సానుకూలంగా స్పందిస్తూ విద్యాలయ అభివృద్ధికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

## ఉత్సాహంగా భవానీ పీర్ల ఊరేగింపు



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ ఎల్ సమీపంలో మొహరం పండుగ కార్యక్రమంలో భాగంగా కుల మతాలకు అతీతంగా భవాని పీర్ల ఊరేగింపు కార్యక్రమాన్ని యువకులు ఉత్సాహంగా నిర్వహించారు. భవాని స్వామి పీర్లకు భక్తులు చక్కెర చదివింపు కార్యక్రమాలు, వెండి గొడుగులు స్వామి వారికి అలంకరింప చేశారు. అనంతరం బ్యాండ్ వాయిద్యాల మధ్య భవాని స్వామి పీర్లను పట్టణంలోని పలు ప్రాంతాలలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు .నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భవాని స్వామి పీర్ల కమిటీ సభ్యులు తెలిపారు.

## మహిళకు రక్తదానం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని వెంకటేశ్వర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, పోరుమామిళ్ల పట్టణానికి చెందిన రసూల్ బి మహిళకు అత్యవస రంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఆమె తరుపున బంధువులు డిసి. గోవిందరెడ్డి యువసేనని సంప్రదించగా యువసేన అధ్యక్షుడు చాపాటి సాయినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన మెకానిక్ సుభాన్ అనే యువకుడు రక్త దానం చేయడం జరిగింది. పేషెంట్ తరపున బంధువులు సుభాన్ మరియు డీసీ యువసేనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి రక్తం అత్యవసరమైతే ఈ సెల్ నంబర్లకు (7893494343, 9966531647) సంప్రదించవలసినదిగా కోరారు.

# సింహ వాహనంపై సిద్దేశ్వరుడు

## హనుమంత వాహనంపై చెన్నకేశవుడు



రాజంపేట, మేజర్‌న్యూస్: పద కవితా పితామహుడు తొలి వాగ్గే యకారుడు తాళ్లపాక అన్నమా చార్యుల జన్మస్థలమైన తాళ్లపాకలో జరుగుతున్న వార్షిక బ్రహ్మో త్సవాలలో భాగంగా నాల్గవ రోజైన శనివారం సిద్దేశ్వర స్వామి సింహవా హనంపై, చెన్నకేశవ స్వామి హను మంత వాహనంపై మాడవీధులలో తిరుగుతూ భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం సిద్దేశ్వర స్వామి కి, చెన్నకేశవ స్వామికి వేరువేరుగా పల్లకీ సేవ నిర్వహించారు. సాయం త్రం అన్నమయ్య ధ్యాన మందిరం వద్ద గల ప్రధాన వేదికపై చెన్నకేశవ స్వామికి వేద పండితులు కృష్ణమూ ర్తి, అర్చకులు నరేష్ తదితరులు ఊంజల్ సేవ నిర్వహించారు. నంద్యాల నుంచి విచ్చేసిన మల్లేశ్వరి బృందం, అన్నమయ్య జిల్లా నుంచి విచ్చేసిన ఎల్లయ్య, రమణమ్మ బృందాలు తమ తమ కోలాట ప్రదర్శనలతో భక్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాక దేవాలయాల ఇన్స్పెక్టర్ బాలాజీ, గురు స్వామి యాదవ్, వినోద్ కుమార్, గ్రామ సర్పంచ్ గౌరీ శంకర్, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు, ఆర్ స్వామి నాయక్, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, గ్రామ పెద్దలు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం డయేరియా ప్రోగ్రాం లో భాగంగా దోమల నివారణ, పరిశుభ్రత కార్యక్రమం గురించి సెయింట్ ఆన్స్ స్కూల్లో అవగాహన కార్యక్రమ%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దోమ కాటు వలన వ్యాపించే డెంగ్యూ మలేరియా జ్వరాలపైన మనతోపాటు మన కుటుంబం కాపాడడం కోసం ఇళ్లలో వాడే ఫ్రిజ్జులు పూల కుండీలు ఖాళీ కొబ్బరి బోండాలలో చేరే నీరు వంటి వాటిలో ఎక్కువ రోజులు నిల్వ ఉండే నీటిలో లార్వా తయారవుతుందని తద్వారా లార్వా వృద్ధి చెంది దోమలు తయార వుతాయని అవి మన ఇళ్లలోనే దోమలు పెరుగుదలకు మనమే ద్రోహం అవుతున్నామని ఆయన తెలిపారు. అలాగే కలుషిత నీరు,ఆహారం వలన టైఫాయిడ్, డయేరియా ఒంటివ్యాధులు వస్తాయని విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని ఆయన కోరారు. ఈ అవగాహన కార్యక్రమం లో శానిటరీ ఇన్స్పెక్టర్ టి మురళీధర్,సానిటరీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ శ్రీధర్ చామకూరిని కలిసిన చమర్తి జగన్మోహన్ రాజు

## ఇసుక కొరత లేకుండా చూడాలంటూ విజ్ఞప్తి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ని శనివారం టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి కలెక్టర్ ను సన్మానించి మొక్కను అందజేశారు. అనంతరం జగన్మోహన్ రాజు జిల్లా వ్యాప్తంగా ఉన్న కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. ముఖ్యంగా జిల్లాలోని రాజంపేట నియోజకవర్గం తోపాటు అన్ని నియోజకవ ర్గాలల్లో ఇసుక కొరత లేకుండా, ఇసుక నిల్వ కేంద్రాలలో ఇసుక అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జగన్మోహన్ రాజు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్ రాజు వెంట వీరబల్లి టిడిపి మండల అధ్యక్షులు భానుగోపాల్ రాజు, టిడిపి నాయకులు భాస్కర్ రాజు, శ్రీనివాస రాజు, ఆంజ నేయులు, నాగప్ప నాయుడు, వీరామృత నాయుడు, తదితరులు ఉన్నారు.

# రిజిస్ట్రార్‌లపై ఎమ్మెల్యే వరద ఆగ్రహం

## నిజం చేసి నిరూపిస్తున్న రిజిస్ట్రార్‌లు

## ఎమ్మెల్యే మందలింపు తరువాత ఐదు శాతం పెంపు



కడప, ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మునిసిపాలిటీ పరిధిలో అనేక అక్రమ భూ రిజిస్ట్రేషన్లు జరిగాయి. రిజిస్ట్రేషన్ కోసం ఎవరు వచ్చినా లో ఫీజు బయట ఫీజు అంటూ ప్రభుత్వానికి ఒక ఫీజు తమకంటూ ఒక ఫీజు నిర్మొహమాటంగా కలెక్ట్ చేసేవారు. ఇది తెలుసుకున్న ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఇటీవల సబ్ రిజిస్టర్ ఆఫీస్ కి వెళ్లి మరి రిజిస్టార్ లపై ఆగ్రహం వెలిగించారు. మీ అబ్బ సొత్తు అనా రిజిస్ట్రేషన్ కు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎవడి సొమ్ము వాడికి రిజిస్ట్రేషన్ చేయించడానికి మీకెందుకు డబ్బు చెల్లించాలి అని ఆగ్రహం వెలిబుచ్చారు. అంతేకాకుండా మామూలు తీసుకోమని దేవుళ్ళపై అధికారులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా అనేకమంది పెద్దాయన దృష్టికి గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హాయంలో ప్రొద్దుటూరులో జరిగిన భూఅక్రమ రిజిస్ట్రేషన్ లపై ఫిర్యాదులు చేశారు. ఒకే భూమిని ఇద్దరు ముగ్గురికి సెకండ్ రిజిస్టర్,థర్డ్ రిజిస్టర్ కూడా చేశారని, తమ భూమిని తమకు తెలియకుండా మరొకరికి రిజిస్టర్ చేశారని బాధితులు ఆవేదన వెలిగించారు. గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో పనిచేసిన సబ్ రిజిస్ట్రారు లు విద్యాసాగర్ రెడ్డి, రామలక్ష్మిలు ఈ దందాలకు మూల కారణమని వారు తెలిపారు. అంతేకాకుండా వందల కోట్ల ఖరీదు చేసే భూములను ఈ విధంగా అన్యాక్రాంతం చేశారని దాంతో భూముల విషయమై అసలు యజమానులకు, నకిలీ యజమానులకు మధ్యన అనేక ఘర్షణలు జరుగుతున్నాయని ఆవేదన వెలి బుచ్చారు. ఇదే విధంగా ప్రొద్దుటూరులో ఐదు నుంచి పదిమంది పది గ్రూపులుగా ఏర్పడి యజమానులకు తెలియకుండా దొంగ రిజిస్టర్ లు పుట్టించుకోవడం,అసలు యజమానినీ బెదిరించి లక్షల్లో డబ్బులు వసూలు చేయడం సాధారణంగా మారిపోయింది.తమకు మామూళ్లు వస్తే చాలు అనుకొని ప్రజల జీవితాలతో చెలగాటమాడారు రిజిస్ట్రారు అధికారులు. ఈ పరంపరలో గతంలో ప్రొద్దుటూరు సబ్ రిజిస్టర్ గా పనిచేసిన విద్యాసాగర్ రెడ్డి ప్రస్తుతం జమ్మలమడుగు బదిలీ అయ్యారు. ఆయన తర్వాత పనిచేసిన రామలక్షుమ్మ సస్పెండ్ అయ్యి ఆ తర్వాత తిరిగి బద్వేలు సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయంలో... రూపాయలు రామ లక్షుమ్మ వెనుక వేసుకుంది అనేది ఎవరు కాదని అనలేని సత్యం. అందుకు నిదర్శనం ఆమె సస్పెండ్ కావడమే... కొందరు అక్రమ భూ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ చేయించుకునే వాళ్ళ దందాలకు వీళ్ళు మద్దతు ఇచ్చారు. దానితో కొన్ని వందల కుటుంబాలు బజారున పడి అలో లక్ష్మణా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖలో ఈ అవినీతి దందా యదేచ్ఛగా సాగుతోంది. గతంలో పనిచేసిన సబ్ రిజిస్టర్ రామలక్ష్మమ్మ ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్ కారణంగానే సస్పెండ్ అయిన ఉదంతం తెలిసి కూడా ప్రస్తుత సబ్ రిజిస్టర్ గా ఉన్న రత్నమ్మ కూడా అదే దందా కొనసాగిస్తున్నారు. శాసనసభ్యులు నంద్యాల వరదరాజు రెడ్డి ఆమె చేత దేవుళ్లపై ప్రమాణం చేయించి నప్పటి తరువాత కమిషన్ల దందాను ఐదు శాతం పెంచి మరీ వసూలు చేస్తుందని అనే క ఆరోపణలు ఉన్నాయి.ప్రతిరోజు కనీసం లక్షకు పైగానే తమకు అందకపోతే ఆరోజు నిద్ర పట్టదని భావించే అధికారులు రిజిస్ట్రేషన్ శాఖలో అధికంగా ఉంటారు.తమ స్వార్థం కోసం మామూ ళ్ళకు మరిగి ఈ సబ్ రిజిస్ట్రారు లు చేస్తున్న నిర్వాకాల కారణంగా అనేక కుటుంబాలు అల్లాడిపోతున్నారు. ఉన్నతాధికారులకు భాగం ఇస్తున్నామని చెప్పుకుంటున్నారు. దాంతో వారిపై ఎన్ని ఫిర్యాదులు అందిన జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో ఇప్పటికైనా విచారించి, న్యాయం చేసి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.జిల్లా వ్యాప్తంగా చూసుకుంటే ప్రొద్దుటూరులో రిజిస్ట్రార్ ల వ్యవహారం 2019 నుంచి నేటి వరకు దారుణంగా ఉందని అధికారులపై చర్య తీసుకోవడంలో ప్రొద్దుటూరు పెద్దాయన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ముందడుగు వేయాలని కోరుకుంటున్నారు.

# గండి దేవస్థాన కార్యాలయానికి వితరణ



వేంపల్లె మేజర్ న్యూస్: గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం కార్యాలయానికి దాతలు టివి వితరణ చేసినట్లు ఈఓ వెంకట సుబ్బయ్య తెలిపారు. శనివారం వేంపల్లెకు చెందిన బిజిఎస్ ఎలక్ట్రానిక్స్ అధినేత బైరిశెట్టి వెంకట జయకుమార్, ధర్మపత్ని జ్యోతి కుమారి జ్ఞాపకార్థం వారి కుమారులు బాల గంగాధర్, సునీల్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి రూ. 40 వేలు విలువ చేసే గూగుల్ సంస్థ టీవీని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న

సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :

9177345622, 9491490468, 8897594213

## చెట్లు ప్రాణవాయువును అందిస్తాయి

### ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కె శ్రీనివాసులు



వల్లూరు మేజర్ న్యూస్ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కె శ్రీనివాసులు అన్నారు, శనివారం మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో ఉన్నత పాఠశాల నందు ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల గ్రౌండ్ పరిసరాల నందు ఉసిరి, నేరేడు, వేప, చింత మొక్కలు నాటారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతు మానవాళి మనుగడ కు ఆధారమైన మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు, చెట్లను మనం పెంచి కాపాడుకుంటే అవి మనల్ని కాపాడుతాయని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ ఎఫ్ పిసి డైరెక్టర్ డి శ్రీనివాసుల రెడ్డి, సీఈఓ గంగాదేవి, కడప జోన్ విద్యా వాహిని కోఆర్డినేటర్ వెంకటసుదర్శన్, శ్యాంసుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



అట్లూరు, మేజర్ న్యూస్: మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్డు బద్వేల్ కడప ప్రధాన రహ దారి పక్కన వెలసిన శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని అబ్బిరెడ్డి స్వామి ఆలయ ధర్మకర్త పోతిరెడ్డి రెడ్డయ్య తెలిపారు. నేడు ఆదివారం ఉదయం ఆలయం లో పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, శుక్లపక్షము పౌర్ణమి ఆదివారం కావడంతో భక్తులు విరివిరిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు. రిటైర్డ్ విఆర్ఓ అబ్బిరెడ్డి, ఆలయ పూజారి శేఖర్ స్వామి పూజా కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని తెలిపారు.

## ముదివేడు కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ సహా నలుగురు సస్పెండ్



కురబలకోట, మేజర్ న్యూస్ కురబలకోట మండలంలోని ముదివేడు కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ సహా నలుగురు సస్పెండ్ అయ్యారు. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం, కురబలకోట మండలం, ముదివేడు వద్ద ఉండే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రెండు రోజుల క్రితం 9వ తరగతి చదివే ముగ్గురు మైనర్ బాలికలు మాత్రలు మింగి ఆత్మహత్నం చేశారు. ఈ ఘటనకు సంబంధించి ప్రిన్సిపల్ రఫియాపర్వీన్, హిందీ టీచర్ గౌషియామస్తానీ, ఏఎన్ఎం భాను, అకౌంటెంట్‌లను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ శ్రీధర్ చామకూరి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

## దేవరకోనలో 4వ రోజుకు చేరిన చాతుర్మాస దీక్ష



లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలం వెలిదండ్ల దేవర కొనలో శనివారం 4వ రోజు చేరిన చాతుర్మాస దీక్ష కార్తీక పౌర్ణమి నవంబర్ 11వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతూ ఉంటుందని వేద పండితులు అన్నారు. పోతన మహా భాగవత పఠనం, మహాభారతం, రామాయణం, జెమిని భారతం, ఇవన్నీ కలిపి చదువుతూ ఉంటామని పండితులు అన్నారు. ఇలా చదవడం వల్ల వర్షాలు బాగా కురుస్తాయని, పంటలు బాగా పండు తాయని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, ఉంటారని, పెద్దల ఆనవాయితి ప్రకారం ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు కార్యక్రమంలో పాల్గొని విజయం వంతం చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చొరవతో తీరిన తాగునీటి కష్టాలు



కమలాపురం మేజర్ న్యూస్ మండల పరిధిలోని సి గోపాల పురం గ్రామానికి తీరిన తాగునీటి కష్టాలు, వివరాల్లోకెళ్తే నాలుగు రోజులుగా కమలాపురం మండలంలోని సి గోపాలపురం గ్రామా నికి తాగునీరూ రాక అవస్థలు పడిన ప్రజలు, మాకు నీరు అందించండి అని కోరిన ప్రజలు బాధను నేటి దినపత్రిక సూర్యలో ప్రచురించడం జరిగింది, విషయం కమలాపురం శాసన సభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి తెలియడంతో వెంటనే ఆయన స్పందించి అధికారులను ఆదేశించడంతో అక్కడ ప్రాబ్లంను కనుక్కొని క్లియర్ చేసి వెంటనే నీరు వచ్చే విధంగా చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉండా లని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు, ప్రజల సౌకర్యాలకు అధికారులు కృషి చేయాలన్నారు, త్రాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యేకి, సి గోకులాపురం గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

### ఎంపీడీవో రామకృష్ణ

కలికిరి మేజర్ న్యూస్ : ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రామకృష్ణ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులు పాటు నిర్వహించే ఆధార్ సేవా కార్యక్రమంలో భాగంగా ఈనెల 23వ తేదీన గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ కలికిరి, మరియు మున్నోళ్ళపల్లి సచివాలయం, 24వ తేదీన జడ్పీ హైస్కూల్ ఇందిరమ్మ కాలనీ మరియు మర్రికుంటపల్లి గ్రామ సచివాలయం, 25వ తేదీన జడ్పీ హైస్కూల్, గర్ల్స్ హై స్కూల్ కలికిరి, 26వ తేదీన గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ కలికిరి మరియు గుండ్లూరు గ్రామ సచివాలయం, 27వ తేదీన గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ కలికిరి మరియు జడ్పీ హైస్కూల్ ఉర్దూ మహల్ కాలేజీల్లో ఆధార్ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని ఆధార్‌లో పేరు మార్పులు, ఫోన్ నెంబర్ మార్పులు, వయసు, ఆధార్ అప్డేట్ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పైపులు తొలగించాలని ఎంపీడీవోకు వినతి



ఖాజీపేట మేజర్ న్యూస్ కడప జిల్లా ఖాజీపేట మండలంలో అప్పనపల్లి పంచాయతీ పరిధిలోని మల్లాయపల్లి హరిజనవాడలో వాటర్ ట్యాంక్ దగ్గర మురికి కాల్వ ఉందని ఆ మురికి కాలువ లోకి మల్లాయపల్లి హరిజనవాడకు చెందిన కొందరు గ్రామస్తులు వారి బాత్రూంల నుండి పైపులు మంచినీళ్ళ ట్యాంక్ దగ్గర ఉన్నటువంటి మురికి కాలువలోకి పైపులను వారు వేసుకోవ డంతో బాత్రూంల నుండి వస్తున్న డస్ట్ వాటర్ వచ్చి మంచినీళ్ళ ట్యాంకు దగ్గర పేరక పోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామంలోని పలువురు ప్రజలు వాపోతున్నారు గ్రామ ప్రజల వివరాల మేరకు మంచినీళ్ల ట్యాంకు దగ్గరకు గ్రామ ప్రజలు మంచినీళ్లకు అనునిత్యం ఆ ట్యాంకు దగ్గరకు వెళ్లి మంచినీళ్లు తెచ్చుకుంటారని ఆ మురికి కాలువకు దగ్గరలోనే ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి స్కూల్ పిల్లలు నిత్యం ఆ ట్యాంకు దగ్గర నీళ్లు తాగుతూ ఉంటారన్నారు అసలే సీజనల్ వ్యాధులతో మండలంలోని అనేక పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురై సతమతమవుతున్నారని మాపిల్లలు ఏ క్షణాన ఏ రోగాల బారిన పడతారో అని గ్రామంలోని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం సమస్యపై శనివారం రోజున ఖాజీపేట మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఖాజీపేట మండలం అభివృద్ధి అధికారికి సమస్యను వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నామన్నారు గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కొరత మెండుగా ఉందని గ్రామంలో మూడు సంవత్సరాల క్రిందట విద్యుత్ స్తంభాలు ఎత్తారు ఆ విద్యుత్ స్తంభాలకు లైన్ లాగడం మరిచారనిసంబంధిత అధికారులకు నాయకులకు పలు పర్యాయాలు చెప్పినా ఫలితం శూన్యమని వారు ఆవేదన వ్యక్తం చేశారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాయకులు మల్లాయపల్లి హరిజనవాడ ప్రజల మొర ఆలకించి వారి పై కరుణ చూపి ఆ పైపులను తొలగించి విద్యుత్ స్తంభాలకు లైన్ లాగించి గ్రామంలో మౌలిక సదుపాయాల కొరతను లేకుండా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు కిట్లు పంపిణీ



కలికిరి మేజర్ న్యూస్ :2024-25 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు సరఫరా చేయబడిన స్టూడెంట్ కిట్లను శనివారం కలికిరి ఎంపీపీ పాఠశాల నందు కలికిరి పంచాయతీ సర్పంచ్ ఎల్లయ్య చేతుల మీదుగా పంపిణీ చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కరిముల్లా మాట్లాడుతూ పిల్లలు ఇంటికి వెళ్ళిన తర్వాత పాఠశాలలో జరిగిన పాఠాలను విషయాల వారీగా ఒక్కసారి మననం చేసుకుంటే విద్య చక్కగా అలవడుతుంది అని తెలియజేసారు. పిల్లలచేత మేము పాఠశాలకు ప్రతిరోజు హాజరై పాఠాల ను చక్కగా నేర్చుకుంటామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తీసుకున్న ఈ కిట్టును సక్రమంగా వినియోగించి రోజు పాఠశాలకు యూనిఫామ్, షూ మొదలగునవి వేసుకొని రావలెనని తెలియ జేయడమైనది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురాషావలి, సిఆర్‌పి సురేష్, గ్రామ ప్రము ఖులు యోగేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## పుట్ట సుధాకర్ గెలుపుతో రొట్టెల పండగలో ముక్కు తీర్చుకుంటున్న మైనారిటీ నాయకులు



ఖాజీపేట మేజర్ న్యూస్ కడప జిల్లా మైదుకూరు నియోజవర్గం పరిధిలోని ఖాజీపేట మండలంలో గల మైనారిటీ నాయకులు మైదుకూరు ఎమ్మెల్యేగా పుట్టా. సుధాకర్ యాదవ్ గెలుపొందిన శుభ సందర్భంగా శనివారం రోజున నెల్లూరు జిల్లాలో రొట్టెల పండగలో టి.డి.పి రాష్ట్ర మైనారి టీ కార్య నిర్వహణ కార్యదర్శి కమలాపురం.ఫరూక్ అహ్మద్ ఆధ్వర్యంలో రొట్టెల పండగ సందర్భంగా శ్రీశ్రీశ్రీ బారాషాహిద్ దర్గాలో ఎమ్మెల్యేగా పుట్టా.సుధాకర్ యాదవ్ గెలుపొందిన శుభ సందర్భంగా పూల చాదర్ సమర్పించి దుర్గాలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కు తీర్చు కున్నామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సయ్యద్ సమీ హుస్సేన్ బారాషాహిద్ దర్గా చైర్మన్ షేక్.ఖాదర్ బాషా షేక్.మీరామొహుద్దీన్ కమలాపురం. షఫీవుల్ల బిజిలి టీ.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె.గంగాధర్ పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు ఆసక్తి చూపాలి



రామాపురం మేజర్ న్యూస్: రైతులు రసాయనాల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి పెంచాలని డిఆర్‌సి ఏడిఏ అశోక్ రెడ్డి అన్నారు మండలం లోని నల్లగుట్టపల్లి పంచాయతీ బి.రాచపల్లిలో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో శనివారం ఆయన హాజరై మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో రసాయన వాడడం వల్ల ఖర్చులు పెరగడంతోపాటు భూసారం తగ్గిపోయి వాతావరణ సమతుల్యం దెబ్బతిం టుంది అన్నారుఏ డి ఏ జయ రాణి మాట్లాడుతూ రైతులు అనాదిగా చేస్తున్న వ్యవసాయ పద్ధతులు మరిచి రసాయనిగా వాడకాలు వల్ల వ్యవసాయానికి పెట్టుబడులు ఖర్చు ఎక్కువ అవుతుంది అన్నారు రైతులు ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటించి రసాయనిగా మందుల వాడకం తగ్గించి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలన్నారు సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ వి శిల్పకళ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే ద్రవాలు కషాయాల తయారీ,ఉపయోగించే విధానం గురించి వివరించారు ఉద్యానవన విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ మానస మాట్లాడుతూఘనజీవామృతం ద్రవ జీవామృతం ద్రవ్య జీవామృతం పంచగవ్య కోడిగుడ్ల ద్రవాణం సప్త కూర ద్రవణం సస్యరక్షణ అంతర్ పంటలు 365 రోజులు ఆచరణ పిఎండిఎస్ వంటి అంశాలపై వివరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై నాగమణి డి ఆర్ సి వ్యవసాయ అధికారి సుచిత్ర ట్రైనర్ మధుకర్ ఆదర్శ రైతు శ్రీనాథ్ రెడ్డి విఏఏలు విహెచ్ఎలు రైతులు పాల్గొన్నారు

# మీడియా ప్రతినిధులకు విజయసాయి రెడ్డి క్షమాపణలు చెప్పాలి

## ఎన్.ఎస్.యూ.ఐ, యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

పీలేరు, మేజర్‌న్యూస్ : మీడియా ప్రతినిధులు పై, మీడియా యాజమాన్యాలపై రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ, ఎన్.ఎస్.యూ.ఐ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్ ఆధ్వర్యంలో స్థానిక పీలేరు అంబేద్కర్ కూడలి నందు నిరసన కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా పీలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జాకీర్,మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు టీ.ఎల్. వెంకటేష్, తెలుగుదేశం పార్టీ పీలేరు మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మాలమహానాడు రాయలసీమ జిల్లా కార్యదర్శి నగరిమడుగు సుభాష్, విసికే పార్టీ రాష్ట్ర నాయకులు భారతీయ అంబేద్కర్ సేన అన్నమయ్య జిల్లా కో - కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వివిధ విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ విజయ సాయి రెడ్డి మీడియా ప్రతినిధులు, మీడియా పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెన్నక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మీడియా అంటే ప్రజల యొక్క గొంతు అని తెలియజేశారు. ఎక్కడ ఏ సంఘటన జరిగినా రాత్రి పగలు, ఎండ వాన అని చూసుకోకుండా సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకి అండగా నిలిచేదే మీడియా అని అటువంటి మీడియాని బాధ్యత గల ఎంపీ స్థానంలో ఉండి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి జర్నలిస్టులు న్యాయం కోసం పోరాడుతారని గుర్తు చేశారు. విజయ్ సాయి రెడ్డి చిత్తశుద్ధి ఉంటే డిఎన్ఏ టెస్ట్ కు ముందుకొచ్చి ఆయన నిజాయితీని చూపించుకోవాలని డిమాండ్




చేశారు. విజయసాయి రెడ్డి క్షమాపణలు చెప్పని పక్షంలో ఆయనను ఎంపీ స్థానం నుంచి తొలగించాలి అని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తం గా విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున,పీలేరు మండల మాలమహానాడు ఉపాధ్యక్షులు గుర్రం లోకనాథం, ఎన్.ఎస్.యూ.ఐ పీలేరు నియోజకర్గ నాయకులు అఖిల్,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్ సురేష్‌కు ఘనసత్కారం




కడప కల్చరల్, మేజర్‌న్యూస్: నగరంలోని కతోళిక బిషప్ హౌస్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన కోశాధికారి, కరస్పాండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఫాదర్ సంబటూరు సురేష్‌ను రాష్ట్ర కాంగ్రెస్ యువజన విభాగం ఉపాధ్యక్షులు విజయ్ సుశీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి బొకే తో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయాసిస్ అభివృద్ధికి పాఠశాలలో ఉన్నత విద్యను అందించాలని అదేవిధంగా విద్యార్థి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని వారిని మర్యాదపూర్వకముగా కోరారు. అనంతరం ఫాదర్ సురేష్ మాట్లాడుతూ పేద విద్యార్థిని విద్యార్థులకు రాబోయే కాలంలో ఉచిత విద్యను సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ చైర్మన్ కోట పాటి లక్ష్మయ్య, మానవ హక్కుల విభాగం జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ తదితరులు పాల్గొన్నారు.

# 22న "అక్షర సంవేదన" కావ్య ఆవిష్కరణ సభ

కడప ఎర్రముక్కుపల్లె మేజర్‌న్యూస్: 22వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు క్రైప కుమారస్వా మి, విశ్రాంత తెలుగు ఉపన్యాస కులు రచించిన 'అక్షర సంవేదన' అనే కావ్య ఆవిష్కరణ సభను కడపలోని చెన్నూరు బస్టాండు సమీపంలోని రామకృష్ణ మఠంలో నిర్వహిస్తున్నారు సభాధ్యక్షులుగా ప్రముఖ వైద్యులు డా కె.గోపీనాథ్, ఆత్మీయ అతిథిగా ప్రముఖ ఆడిటర్ జి వి శివరావు, పుస్తక సమీక్షకు లుగా సాహితీ పరిశోధకులు డా పాణ్యం శ్రీనివాస శర్మ, గౌరవ అతిథులుగా విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు డా పాలెం వేణుగోపాల్, సి పి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి పాల్గొంటారు కావున సాహితీవేత్తలు, సాహితీ ప్రియులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు

# గురువు ధైవానికి ప్రతిరూపం



వీరబల్లి, మేజర్‌న్యూస్ : గురువు అంటే త్రిమూర్తి స్వరూపం అజ్ఞానం నుండి జ్ఞానంవైపు నడిపించి అజ్ఞానమనే చీకటిని పారగొట్టెవాడు గురువు శిష్యుల్లో సంకల్పశక్తిని పాదుకొలిపి లక్ష్య సాధన సామర్థ్యాలకు ప్రేరేపక శక్తిగా నిలిచేవాడు తనజ్ఞాన బోధనతో విజ్ఞాన ప్రపంచంలో శిష్యులకు వెలుగును ప్రసాదిస్తాడు జీవితానికి అర్థం కల్పిస్తాడు అజ్ఞాన అంధకారం నశింప చేసి వెలుగు వైపు నడిపిస్తాడు మంచి చెడుల వివక్షను తెలిపిబతుకు బండి సడువు బాట చూపి జీవన సాఫల్యతకు మార్గాన్ని నిర్దేశిస్తాడు. జీవన సమరంలో సమస్యల పరిష్కార మార్గదర్శి గురువు ఎం తో శాంతంగా ఉండి తన బిడ్డల కన్నా ఎక్కువగా ప్రేమించి మరింత జ్ఞానాన్ని శిష్యులకు పంచుతాడు చైతన్యం కలిగించే విద్యను అందించి శిష్యులను తేజోవంతులుగా జ్ఞానవంతులు గా తీర్చి దిద్ది వినూతన ఆవిష్కరణలరూపశిల్పి గురువు శిష్య లనువిజ్ఞాన ఖనిగా మార్చే శక్తి గురువు జీవన విద్యలో మెలుకువలు చెప్పి ఆత్మవిశ్వాసాన్ని పట్టుదలను ప్రేరేపించి ప్రగ తి పురోగతి చూపే బాటసారి అభ్యుదయ భావాలను ఆవిష్కరించి అభివృద్ధికి దశ దిశ నిర్దేశిస్తాడు మనిషి జననం నుండి మరణించే వరకు ప్రతి విషయంలో గురువు ఉంటాడు భారతీ య సంస్కృతిలో గురువు పరంపర ప్రత్యేకత సంతరించు కుంది గురువు భగవంతునికి భక్తునికి మధ్య సంధాన కర్త అజ్ఞానంగా వున్న మనకు విజ్ఞానం బోధిస్తాడు అదమరిచి వున్న మనకు అర్థశాస్త్రం బోధిస్తాడు ఆర్థిక అక్షరాస్యత పరిజ్ఞాన పరివ్యాప్తి స్పృహను మనలో సృష్టిస్తాడు పౌరశాస్త్రం చరిత్ర చెప్పి సంస్కృతి పాలన ధర్మ రక్షణ పట్ల కార్యోన్ముఖులను చేస్తూ చరిత్రను భోదించి దేశభక్తిని ప్రేరేపించి వెన్నంటి వుండే కొండంత అండ గురువు పామరులను పండితులను చేసే నిర్మల మైన స్వచ్ఛమైన ప్రేమ అప్యాయతలు చూపే దైవం గురువు గురువు దైవానికి ప్రతిరూపం జీవితానికి దారి దీపం గురు వు. విద్యతో పాటు వినయం విచక్షణ తాత్వికత తార్కికత నేర్పిస్తాడు పరిశీలన పరికల్పన పరిశోధన వివరణ విశ్లేషణా శక్తి సామర్థ్యాల ఉద్దీపనకు ఉత్ప్రేరకంగా నిలుస్తాడు చీకట్లను తొలిగించి వెలుగులు పంచే దివ్వె గురువు జీవితానికి గమ్యా న్ని మార్గనిర్దేశం చేసే మహర్షి గురువు ఉన్నత స్థాయిలో శిష్యుల ప్రగతికి పాటుపడి దారి చూపే జ్ఞాన జ్యోతి గురువు సమాజంలో అజ్ఞానాన్ని తరిమి విజ్ఞానాన్ని పెంచి మంచి త సం మమతను పంచి మానవీయ విలువల ఆవిష్కకర్త గురువు మేథో సామర్థ్యాలు పెంచుకొని భారత దేశ కీర్తి ప్రతిష్టలు పెంచుదాం భారతీయ నాగరికత సంస్కృతి ఆధ్యాత్మి కతను జగతిన చాటుదాం గురువు లేకుంటే ప్రగతి కొరవడి ప్రపం చం అంధకారంలో కూరుకు పోతుంది జీవితాలకు మార్గ నిర్దేశనం చేసి జ్ఞానాన్ని అందించి ముక్తి వైపు నడిపిన గురు పులను గురుపూర్ణిమ రోజు పూజించడం భారత దేశ సాంప్రదా య పరంపరను కొనసాగిద్దాం ఉత్తమ పౌరులుగా ఎదుగుదాం ఉజ్జల భవిష్యత్తుతో ఉన్నత స్థాయిలో విజ్ఞాన భారత్ వికసిత భారత్ నిర్మాణప్రక్రియలో భాగస్వాములమై ప్రగతిశీల ప్రతిభా ఆవిష్కరణలతో భారత్ ను విశ్వ గురువు స్థాయికి చేర్చుదాం.

# అసమాన వ్యవస్థను మార్చేందుకు కార్మికులంతా ఏకం కావాలి

## సిపిఎం నాయకులు మురళి పిలుపునిచ్చారు




మదనపల్లి, మేజర్‌న్యూస్ : శనివారం మదనపల్లి మండలం సిటియం వద్ద ఉన్న ప్రకృతివనం లో సిపియం జిల్లా స్థాయి శిక్షణా తరగతులు ప్రారంభం అయ్యాయి. సిపియం జిల్లా కమిటీ సభ్యులు ఏ.రామాంజులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్లాసులు బోధించిన మురళి మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ కొద్దిమందిని మాత్రమే సంపన్నులుగా చేస్తుందని, అత్యధిక మందిని పేదరికం దారిద్ర్యంలో ముంచుతుందని మార్క్సిజం బోధిచిందన్నారు. ఈనేపథ్యంలో అసమాన వ్యవస్థను మార్చేందుకు ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని కార్ల్‌మార్క్స్ పిలుపునివ్వగా, లెనిన్ రష్యాలో అలాంటి సోషలిజాన్ని నిర్మించి మార్క్సిజం సిద్ధాంతం మాత్రమే కాదని ఆచరణకు మార్గదర్శని రుజువు చేశారని గుర్తు చేశారు. భారతదేశంలో ఆదాని అంబానీల ఆస్తులు ప్రపంచ కుబేరుల స్థాయికి పెరగగా, ప్రజలు మాత్రం ఆకలి, నిరుద్యోగంతో కునారిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆకలి సూచికలో దేశం 129వ స్థానానికి దిగజారడం ఇందుకు నిదర్శనమన్నారు. అధికార రాజకీయ పార్టీలను మార్చడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, సమాజాన్ని సమూలంగా మార్చడమే అంతిమ పరిష్కారం అన్నారు. ఇందుకు సోషలిజమే సరైన మార్గం అని అభిప్రాయపడ్డారు. ఆ మార్గాన్ని అనుసరించడానికి, మార్క్సిజం సిద్ధాంతాన్ని లోతుగా అధ్యయనం చేయడానికి ఇది సరైన సందర్భం అన్నారు. దేశంలో సోషలిస్టు వ్యవస్థ నిర్మించేందుకు కష్టజీవులందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. సిపియం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా సామాగ్రాభివృద్ధి కోసం సిపియం నికరంగా పోరాడుతుందని అన్నారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేసే సంస్కృతిని విధానాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిశర్మ, రామచంద్ర, నాగరాజు, వెంకటయ్య, రమేష్ బాబు, వెంకటరమణా రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్యాయత్నం

మదనపల్లె క్రైమ్. మేజర్‌న్యూస్ : భార్య అలిగి పుట్టింటికి వెళ్లి మూడు నెలలైనా కాపురానికి రాలేదన్న కోపంతో భర్త పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఘటనపై మొలకలచెరువు ఎస్ఐ తిప్పేస్వామి కథనం మేరకు వివరాలు.. మండలంలోని మద్దయ్యగారిపల్లి పంచాయతీ, బురుజుపల్లికు చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ జెరిపిటి శ్రీనివాసులు (45) భార్య భువనేశ్వరి భర్తపై కోపంతో అలిగి పుట్టినింటికి వెళ్లి మూడు నెలలైనా కాపురానికి రాలేదు. ఈ విషయమై గ్రామంలోని పెద్దమనుషులతో పంచాయతీ పెట్టిన ఫలించక పోవడంతో మనస్థాపం చెంది పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించి బాధితున్ని చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రి కి తరలించారు. పరీక్షించిన ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు వైద్యం అందించి అక్కడి నుంచి తిరుపతి రుయా ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఘటనపై ములకలచెరువు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



# బ్యాంక్ ఆఫ్ బరోడా 117 వార్షికోత్సవం



పీలేరు, మెజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం చిత్తూరు రోడ్డు లోనీ బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ వార్షికోత్సవ దినాన్ని అధికారులు ఖాతాదారుల మధ్య శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బ్రాంచ్ మేనేజర్ భాస్కర వరప్రసాద్ మాట్లాడుతూ బరోడా ప్రాంతంలోని ధనికులు పేద రైతులు వ్యాపారస్తులు దిన కూలీలకు అధిక వడ్డీలకు ఇస్తూ ఉండేవారు. అప్పులు తీసుకున్న వార సకాలంలో కట్టకపోతే ధనికుల వద్ద ఉండే గుమస్తాలను పంపి అసలు చక్రవడ్డీని వసూలు చేసేడివారు. ఈ విషయాన్ని ఆ ప్రాంతానికి చెందిన మహారాజా సాయాజి గైక్వాడ్ పేదల కష్టాలను చూడలేక అప్పుల భారీ నుండి వారిని విముక్తి కలిగించుటకు పది మంది ధనికులతో సమావేశమై మాట్లాడుకుని జూలై20 తేదీ 1908 తక్కువ పెట్టుబడితో బ్యాంక్ ఆఫ్ బరోడా పేరుతో ఈ బ్యాంకు ను స్థాపించారు. ప్రస్తుతం జాతీయ స్థాయిలో 8700 శాఖలు ఉన్నాయని, సుమారు మూడు లక్షల మంది ఉద్యోగస్తులు ఈ బ్యాంకులలో పనిచేస్తున్నారని సుమారు 6 కోట్ల మంది ఖాతాదారులు ఉన్నారని ఆయన తెలిపారు. పీలేరులో 2009లో బ్యాంక్ ఆఫ్ బరోడా ను సపించారని ప్రస్తుతం ఈ బ్యాంకులో అనధి కాలంలోనే 21 వేల మంది ఖాతాదారులు కలిగి ఉన్నారని బంగారంపై రుణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తర్వాత పాసు పుస్తకాలపై రైతులకు పూచికత్తులపై వ్యాపారస్లకు రుణాలు ఇస్తున్నామని భాస్కర వరప్రసాద్ తెలిపారు. తొలుత బ్యాంకు వ్యవస్థాపకుడు మహారాజ సాయాజి గైక్వాడ్ చిత్రపటానికి పూలమాల వేశారు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, ప్రముఖ దంత వైద్యులు రామ్మోహన్ రెడ్డి, భువన విద్యాలయ అధిపతి ఉమా రమాదేవి ముఖ్య అతిథులుగా వచ్చారు ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రతిమ, అనూష, జనార్దన్ రెడ్డి, కృష్ణయ్య, రేవతి, మహేంద్ర ,నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - డాక్టర్ కరిముల్లా




పీలేరు, మేజర్‌న్యూస్ : పీలేరు పట్టణం కోటపల్లి క్రాస్ రోడ్డు బాలుర ఉన్నత పాఠశాల లో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్మవ్యాధి నిపుణులు అయిన కరిముల్లా మాట్లాడుతూ అంటువ్యాధులు నివారణకు అనేక జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని అందులో ముఖ్యంగా గజ్జి తామర, దురద వంటి వ్యాధులు ఉంటాయని వీటి నివారణకు ఉదయం లేచిన వెంటనే సబ్బుతో చేతులను కాళ్లు మోహముశుభ్రం చేసుకోవాలని, వేళ్ళ మధ్యలో బ్యాక్టీరియా వైరస్ వంటివి చేరకుండా సబ్బుతో శుభ్రపరుచుకోవాలని ఆయన తెలిపారు. తలపుల పి హెచ్ సి కి చెందిన డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ అంటు రోగాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని బురద నీటిలో ఎక్కువగా తిరగరాదని తన ఇంటిని తన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మహబూబ్ బాషా, విఆర్ఓ ఎర్రయ్య, సూపర్వైజర్ కుసుమ కుమారి, ఏఎన్ఎం భార్గవి, హాస్టల్ వార్డెన్ డి మునిస్వామి నాయక్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రహరి గోడ విషయంపై ఇరువురు ఘర్షణ



రామాపురం మేజర్‌న్యూస్ : మండలంలోని హసనపురం పంచాయతీ కొండావాండ్లపల్లి కు చెందిన రాజారావు. అదే గ్రామానికి చెందిన జరుగు చలామారెడ్డి విక్రమ్ కుమార్ రెడ్డి . వసంత ఆంజనేయ రెడ్డి .మనోజ్ కుమార్ రెడ్డి. లు ఇంటి పహారి గోడ విషయంపై శనివారం ఘర్షణ పడుతుండగా అదే గ్రామానికి చెందిన నక్క లక్ష్మీదేవి. నాగిరెడ్డిగారి లక్ష్మి దేవమ్మలు వారు ఘర్షణ చూడడానికి వచ్చిన ఇరువురు మహిళలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం హసనాపురం పంచాయతీ కొండ వాండ్ల పల్లి చెందిన రాజారావు అదే గ్రామానికి చెందిన జరుగు చలమారెడ్డి లు గత కొన్ని కాలంగా ఇంటి ప్రహరీ గోడ విషయంపై ఘర్షణ పడుతూ ఉండేవారని. శనివారం జిల్లా సర్వేయర్ ను గ్రామంలోకి పిలిపించి ఇంటీ పహరి గోడ సర్వే చేస్తూ ఉండగా వారి ఇరువురు ఘర్షణ పడుతున్నారు. ఘర్షణ ను చూడడానికి అదే గ్రామానికి చెందిన నక్క లక్ష్మీదేవి. నాగిరెడ్డి లక్ష్మీదేవమ్మ లు వచ్చారు. వారిపై అదే గ్రామానికి చెందిన జరుగు చలమ మారెడ్డి. జరుగు విక్రమ్ కుమార్ రెడ్డి. )ఈయన సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో జిల్లా అధికారిగా పని చేస్తున్నాడని) అలాగే వసంత ఆంజనేయులు రెడ్డి. వసంత మనోజ్ కుమార్ రెడ్డిలు మరో కొంతమంది వారిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన నక్క లక్ష్మీదేవికి ముఖంపై పెద్ద రక్త గాయాలు కాగా. నాగిరెడ్డి గారి లక్ష్మీదేవమ్మ కు రెండు చేతులు విరిగి రక్త గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి రామపురం ఎస్ ఐ వి ఎల్ ప్రసాద్ రెడ్డి సిబ్బంది చేరుకొని గాయపడిన మహిళలను చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా చీకిల బైలు సర్పంచ్ పుట్టినరోజు వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లి, మేజర్‌న్యూస్ : మదనపల్లి మండలం చీకిల బైలు సర్పంచ్ ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు శనివారం రాత్రి ఘణంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు ఘనంగా స్వాగతం పలికి పూల మాల వేసి, దుశ్యాలువ తో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్ గా ప్రభాకర్ పార్టీ అభివృద్ధి కోసం రాజీలేని పోరాటం చేసి ఎదురొడ్డి నిలబడ్డారని కితాబు నిచ్చారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ గ్రామపంచాయతీ అభివృద్ధిలో క్రియా శీలక పాత్ర పోషించి పార్టీని అభివృద్ధి చేయటంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి వారితో మమేకమై సమస్యలు పరిష్కరించి అందరి అభిమానాన్ని చురగోనాలన్నారు. అంతే కాకుండా పంచాయతీ అభివృద్ధికి తన సహకారం అందిస్తాని పేర్కొన్నారు. భవిష్యత్తు లో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కి, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి అభిమానం ఇలాగే కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన సిబిఎన్ సేవా ట్రస్ట్ అభినేత్రి



ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్: రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ పొలిటికల్ బీరో సభ్యులు టిడి జనార్ధన్‌ను తెలుగుదేశం కార్యాలయాలలో కలసి ఉమ్మడి కడప జిల్లా నాయకులు సి బి ఎన్ సేవా ట్రస్ట్ చైర్మన్ జి.అభినేత్ర కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అభినేత్ర మాట్లాడుతూ చేతి పైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో ఉన్న పచ్చబొట్టును చూచి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ పొలిటికల్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్ అభినందించడం జరిగిందన్నారు అంతేకాకుండా పార్టీ కోసం అభినేత్ర కుటుంబం చేసిన సేవలకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి తగిన గుర్తింపు కలిగిన స్థానాన్ని ఇప్పిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారని అభినేత్రి తెలిపారు.

# ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

రామాపురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆయా గ్రామాలలోని ప్రజలు ఆధార్ కార్డు ఉన్నవారు, అప్డేట్ చేసుకుని లేని వారు కొత్తగా నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు. ఈనెల 23 నుండి గ్రామాల వారిగా 27 వరకు ఈ క్యాంపును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 23న కుమ్మరపల్లి, వెంకట రెడ్డి గారి పల్లి, గువ్వలచెరువు ,24న కసి రెడ్డి గారి పల్లి కొత్తపల్లి, భయ్యా రెడ్డి గారి పల్లి, సూర్యనారాయణపురం, 25న చిట్లూరు, సరస్వతి పల్లి, కల్ప నాయిని చెరువు,26న పప్పి రెడ్డి గారి పల్లి, నీలకంఠరావుపేట, 27న రాచపల్లి గోపిగుడిపల్లి లో కాగా సరస్వతి పల్లి గువ్వల చెరువులలో స్పెషల్ మొబైల్ క్యాంపులు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నేడు గురు పౌర్ణమి దత్త జయంతి వేడుకలు



రామాపురం, మేజర్ న్యూస్: నేడు గురు పౌర్ణమి దత్త జయంతి వేడుకలను మండలంలోని నీలకంఠరావుపేట సద్గురు అనంత ఆశ్రమంలో (నీలకంఠ రావు పేట దర్గా) గువ్వల చెరువులో నిర్వహిస్తున్నట్లు భక్తులు తెలిపారు. దర్బార్ సాయి మందిరంలో ఆదివారం ఉదయం సాయినాథునికి మూలవిరాట్ పంచలోహ ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు షోడషోపచార పూజలు సాయంత్రం సాయినాథుని పల్లకి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు దర్బార్ సాయి భక్తులు తెలిపారు. తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే గువ్వలచెరువులో కొలువైన దత్తాత్రేయ స్వామి మందిరంలో విగ్రహాలకు విశేష పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు భక్తులు తెలిపారు.

# మహిళ ఆత్మహత్యాయత్నం



నిమ్మనపల్లె మేజర్‌న్యూస్: నిమ్మనపల్లె మండలానికి చెందిన ఓ మహిళ అనారో గ్యంతో విషంతాగి ఆత్మహ త్యాయత్నంకు పాల్పడినట్లు ఎస్ఐ లోకేశ్ రెడ్డి తెలిపారు. రాచవేటి వారిపల్లెకు చెందిన కృష్ణమ్మ (58) కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. పలుచోట్ల ఆమెకు వైద్యం చేయించినా ఆరోగ్యం కుదుటపడలేదు. దీంతో జీవితంపై విరక్తిచెంది విషంతాగినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రస్తుతం ఆమె మదనపల్లె ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది.